Registered No. 1118

విడిపత్రిక అణా.

ఆంధ్రపత్రిక

Founder
K. NAGESWARA RAO

ANDHRA PATRIKA

Editor
S. SAMBHU PRASAD

Vol. 29 ★ వందరాను 22-4-42 బుధవారము MADRAS, WEDNESDAY APRIL 22, 1942 ★ No. 22

315363

నోటీసులు

సేట్ కేసరిమల్ పున్నమచంద్ కంపెనీవారు ఈ క్రిందివిధమున తెలియజేయుచున్నారు. తెనాలి రామలింగేశ్వరపేట వాస్తవ్యులు బొప్పిన వెంకటరత్నం గారి కుమార్తె సోమయ్య అనువారు తమ తాలూకు బంగారు వస్తువులు 25-11-41 వ తేదీన మా దుకాణములో తనఖా వుంచి రు. 1360 రూపాయిలు బాకీగా తీసికొని వెళ్లినారు ప్రస్తుత కాల పరిస్థితులను బట్టి మేము బాకీలన్ని పూర్తిగా వసూలుచేయుచున్నాము గాన లోగడ పై మొత్తమును వడ్డితో సహా చెల్లింపవలసినదిగా 14-8-42 వ తేదీన రిజిష్టరు నోటీసు యిచ్చియున్నాము సదరు నోటీసుకు వారు తెనాలిలో యెచ్చటనట్లు నోటీసు తిరిగివచ్చినది. అందుకు గాను పై తనఖా వస్తువులు యీ నెల 22-4-42 తేదీన బహిరంగ వేలము వేయబడిన సొమ్ము సదరు బాకీ మొత్తములో జమకట్టబడునని యిందుమూలమున తెలియజేయుచున్నాము.

తెనాలి 20-4-42 } సేట్ హస్తిమల్, పార్టనర్.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

ఇందుమూలముగా ఎల్లరకు తెలియజేయునదేమనగా, 1942 సం॥ మే 1-వ తేదీ లగాయతు ఈ రైల్వేలో నెంబరు 8, 4 గ్రాండ్ ట్రంకు ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణముచేయు మూడవ తరగతి ప్రయాణీకుల వద్ద ప్రస్తుతము వసూలుచేయుచున్న సాధారణపు రేట్లకు బదులు మెయిలురేట్లు వసూలు చేయబడును.

మద్రాసు 18-4-42 } హెచ్. జి. కార్పెంటర్, ఆక్టింగ్ చీఫ్ కమ్యర్షియల్, మానేజరు.

రేపల్లె డి॥ ము॥ కోర్టులో
O. S. 536/29 E. P. /41.

వాది:—గుండు సోమసుందరశాస్త్రి.
ప్రతివాద్లు:—1. పాదిని రాఘవయ్య.
2. యీ కృష్ణమూర్తి.

ఈ నెంబరులో ప్రతివాద్లకు నోటీసు నిమిత్తం 1-5-42 తేది వాయిదా అయినందున ఆక్షేపణలు వున్నయెడల ఆరోజు కోర్టుకు హాజరై మనవిచేసుకోవలెను.

తురగా రాధాకృష్ణారావు, వాదితరపున ప్లీడరు.

శ్రీకాకుళం సబుకోర్టులో
O. P. 8/42.

పిటీషనర్లు:-పచ్చిగోళ్ల అమ్మాయమ్మ వురపు వెంకటరత్నమ్మ వగైరాలు.
కౌ॥ పిటీషనర్లు:-పచ్చిగోళ్ల వరహ నరసింహమూర్తి వగైరాలు.
1. పచ్చిగోళ్ల వరహ నరసింహమూర్తి,
2. శ్రీ వజ్రచంద్రదేవుగారు అనేవారికి,

పచ్చిగోళ్ల లేటు లక్ష్మీనరసింహంకు ఇచ్చాపురము సురంగి హైస్కూలులో గల Provident fund వగైరా రు॥ 4000-0-0 లకు succession certificate ఇప్పించగోరి పిటీషనర్లు పైనెంబరు పిటీషను దాఖలు చేసినారు. మీకు గల ఆక్షేపణలు 18-6-42 తేదీని కోర్టులో తెలియచేసుకోవలెను.

శ్రీకాకుళం 14-4-42. } కొక్కం లక్ష్మీనరసింహం, పిటీషనర్లతరపు వకీలు.

అడ్రెసు మార్పు

తిరువాన్కూరు నేషనల్ అండ్ క్విలన్ బ్యాంక్ లిమిటెడ్.
(లిక్విడేషన్‌లో నున్నది.)

పై బ్యాంకుయొక్క సెంట్రల్ ఆఫీసు ది 1942 ఏప్రిల్ 20-వ తేదీ నుంచి కోయంబత్తూరునకు మార్చబడినది. సదరు ఆఫీసియల్ లిక్విడేటర్లకు సంబంధించిన వుత్తర ప్రత్యుత్తరము లన్నియు యికముందు ఈ దిగువ అడ్రసునకు పంపవలెను.

ది ఆఫీసియల్ లిక్విడేటర్లు, త్రివాన్కూరు నేషనల్ అండ్ క్విలన్ బ్యాంక్ లిమిటెడ్. (లిక్విడేషనులో నున్నది.) సెంట్రల్ ఆఫీసు, ఇంపీరియల్ బ్యాంక్ రోడ్డు, కోయంబత్తూరు.

కుష్టు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటి చికిత్స. క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో, (రిజిష్టర్డు) గోపాలపురం, తూర్పుగో॥ జిల్లా.

పాలసుగంధితైలం

సవామేహము, మేహపొడలు, మచ్చలు, చర్మరోగములు, కీళ్లనొప్పులకు, మొ॥ వాటిని ఖండించును. 20 తు॥ డబ్బి 1/4 వి. పి. 0-7-0 పి. శి. ఎ. అండ్ కో, ఆయుర్వేదసమాజం, పెరిదేవి, నెల్లూరుజిల్లా. No. 5.

తిరుపతి చందాదారులకు మనవి

తిరుపతి, తిరుమల, తిరుచానూరు కాళహస్తి, రేణిగుంట, చంద్రగిరి, మరియు పరిసర గ్రామాలలో మా ఆంధ్రదిన, సచిత్రవార, భారతీ మాసపత్రికలను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు శ్రీ కె. జనార్దనంనాయుడుగారిని 22-4-42 నుండి మా న్యూస్ వెండరుగా నియమించినామని సదరు ఏరియాలోని మా చందాదారులకు మనవి చేయుచున్నాము.

మేనేజరు, ఆంధ్రపత్రిక.

కనబడటం లేదు

మా బంధువుల పిల్లవాడు అనంత రామయ్య కనబడటంలేదు. తెలిసినవారు యీక్రింది చిరునామాకు వ్రాయ ప్రార్థన.

బారిస్టర్ యస్. వేపా, శ్రీకాకుళం, విశాఖపట్నంజిల్లా.

గమనింపు

డాక్టరు లంక రామారావు, కాకినాడ గారిఆఫీసు "ది హోమోపతి మెడికల్ హాల్" యుద్ధపరిస్థితులచే తాత్కాలికముగా యీ దిగువ అడ్రస్సుకు మార్చబడినది. డా॥ లంక రామారావు, కానూరగ్రహారం, కానూరు పోస్టు, నిడదవోలు.



కొన్నిరకాల టీలు మంచి రుచినికలిగి వుంటవి కాని రసద్రవాన్ని యియ్యవు; మరికొన్ని దీనికి వ్యతిరేకం. అనుభవజ్ఞుడైన తయారికవల్ల నరసూన్ టీ. అనుపమానమైన అదనపు యెక్కువ రసద్రవమును.—రెంటిని ప్రసాదిస్తుంది.

ఏరకమైనా యెంతమైనా—ఇండియా. బర్మా. సిలోన్—యీ ప్రాంతాలన్నింటికి పంపనగును. త్వరలోనే కలకత్తా. బొంబాయి. ఢిల్లీ. రంగూన్. కొలంబోలలో బ్రాంచీలు స్థాపింపబడును.

నరసూన్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ
పార్టనరులు: మదరాసు: సేలం.
MNTK.12



కష్టకాలము...

తెలివిగలవాడు తన కష్టకాలమున ఉపయోగపడుటకై ధనమును వెనుక వేయుచుండును. అతడు ముందు మేలు జరుగగలదను ఆశతో నుండడు.

నీవును అట్లే ఆరోగ్యవిషయమై తాత్సారము చేయకుము. దగ్గు ప్రారంభించిన వెంటనే గ్లైకోడిన్ టెర్ప్ వసాకును వాడుము.

అది అమోఘమగు శక్తితో వ్యాధి అంకురించిన తావులను, అనగా కంఠము, కంఠనాళములు, శ్వాసకోశములు మొదలగు తావులలో ఎచ్చటనైనను గల అంటుక్రిములను సంహరించి దగ్గును పూర్తిగా నిర్మూలించును.

ఎల్లపుడు యింటియందు ఒకసీసా యుంచుము.

అలెంబిక్ కెమికల్ వర్క్స్ కంపెనీ, లిమిటెడ్, బరోడా.

అలెంబిక్ డిస్ట్రిబ్యూటింగ్ యేజన్సీ, (మద్రాసు)
52, అలెంబుర్లై రోడ్, మేల మెయ్యూర్, చెంగల్పట్టు.
A. L-135.



ఆరోగ్యము ఆనందము

పసిపిల్లలకు కేవలము సువాసన సబ్బును మాత్రమే కోరక విషనివారకమైనదియు, క్రిమి సంహారియైనదియుఅగు సబ్బును కోరుడు. పసిపిల్లల చర్మముపై తలచు పొట్టులేకుండు బాగను కల్గించుచుండును. మార్గోసబ్బు నురుగు పిల్లల చర్మమును పరిశుభ్రముగా నుంచుటయే గాక నుతిమెత్తని చర్మమునకు అనవసర బాధ కలుగకుండా తోడ్పడును.

నీం ఆయిల్ చర్మమునకు శ్రేష్ఠమైన టానిక్ అని శాస్త్రజ్ఞులు ప్రకటించిరి. ఈ నూనెనుండి తయారైన సబ్బు మార్గో సబ్బు ఒక్కటే.

పిల్లల స్నానమునకు మార్గో సబ్బు వాడి వారి ఆరోగ్యమును కాపాడుడు. మీరు బిళ్లకు నాలుగణాలకంటె యెక్కువ యివ్వవద్దు.

మార్గో సబ్బు

టాయిలెట్ & మెడిసినల్
కలకత్తా కెమికల్ M. 1

"అబలా-కల్పమ్" స్త్రీలవ్యాధులకు అత్యుత్తమమైన ఔషధము

ఎటువంటి దీర్ఘమయిన ముట్టుకుట్టును: కుసుమవ్యాధులను నివారిస్తుంది. ముట్టుకుట్టు నొప్పులకు, గుహ్యాంగములో అప్పుడప్పుడు వచ్చేనొప్పులకు, నడుములలో నొప్పులకు, తలదిమ్ములకు, ఇంకా స్త్రీలు బయటవున్నప్పుడు కలిగే అన్నివ్యాధుల కున్నూ దివ్యౌషధము. గర్భస్రావములు కలగకుండా చేస్తుంది. కుసుమవ్యాధిని, నిస్సత్తువనూ, అతిగా బయటఉండడాన్నీ, నీళ్లాడిన తరువాత వచ్చే దౌర్బల్యాన్ని పోగొడుతుంది. వెల:—12 బొన్సుల సీసా రు. 2—8—0.

బళ్లారి యేజంటు: పుల్లపంత్ రామచంద్రయ్యగారు, జమ్మామసీదు వీధి.
మద్రాసు ఆయుర్వేదిక్ ఫార్మసీ, లిమిటెడ్. పో. బా. 151, యెస్ప్లనేడ్, మద్రాసు.

THE BOMBAY MUTUAL LIFE ASSURANCE SOCIETY, Ltd.

బాంబే మ్యూచుయల్ లైఫ్ అష్యూరెన్సు సొసైటీ, లిమిటెడ్.

(స్థాపితము 1871.)
భరతదేశమున అనాదిగానున్న గొప్ప మ్యూచుయల్ లైఫ్ ఆఫీసు.
గత 70 సం॥నుండి భారతదేశమునకు సేవచేయుచున్నది

హెడ్ ఆఫీసు:
బాంబే మ్యూచుయల్ బిల్డింగు, ఫోర్టు, బొంబాయి.

సరసమైన షరతులకు ఏజంట్లు కావలెను.
ఈదిగువ అడ్రసుకు దరఖాస్తులను పంపుడు:
యస్. ఏ. రామస్వామి అండ్ బ్రదర్సు, మదరాసు రాజధాని, తిరువాన్కూరు, కొచ్చిన్ సంస్థానములకు చీఫ్ ఏజంట్లు:
సేలం.

స్కెండర్లు

ఇందుమూలమున తెలియజేయునదేమనగా "జి. ఎస్. టి. రోడ్డు 310 వ మైలు రెండవ ఫర్లాంగులో ముప్పది అడుగులు వెడల్పు గల 16 కాలాలు గల వంతెన కట్టుట" అను పనికి యిను ప సా. మా ను లు, పేయింట్లు ఖరీదు మినహా రు. 35200/- లకు సీలుచేయబడిన టెండరులు ఏలూరు పశ్చిమ గోదావరి జిల్లాబోర్డు యింజనీరువారి ఆఫీసులో 25-4-42 తేదీ పగలు 11 గంటలు మొదలు 2 గంటలు వరకు తీసికొనబడును. అభిశిక్షుల గల టెండరు నోటీసు సదరు యింజనీరు ఆఫీసులో చూడనగును.

(సం) జి. ఎస్. గణపతి,
డి. బి. ఇ. డబ్ల్యు. జి.

వ్రయ్యూరు షుగర్ కేన్ గ్రోయర్సు

లో ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ వారికి 20,000 బస్తాలు (loose) 1st quality యక్పుపిల్లరు వేరుశనగ పిండి కావలెను. సదరు వేరుశనగపిండి అయిటం 1-కి 2000 రెండువేల బస్తాలు చొప్పున పది అయిటములుగా సప్లయి చేయుటకు F. O. R. బెజవాడకు గాని, Ex-Mills బెజవాడకు గాని మాకు యేవిధమయిన ఖర్చులు లేకుండా మా తాలూకు లారీలకుగాని, లేక బండ్లకు గాని యెగుమతిచేసి యిచ్చే పద్ధతిని 500 పౌనులు గల పుట్టి 1-కి యే ధరకు యిచ్చేది ది 30-4-42 తేదీలోగా యీ దిగువ అడ్రసుకు సీళ్లువేసిన టెండర్లు కావలెను. సదరు టెండర్లు 2-5-42 వ తేదీన పరిశీలింపబడి తక్కువ టెండరుదారుకు Confirm చేయబడును. Confirm చేయబడిన టెండరుదారు వెంటనే యీ ఆఫీసుకు వచ్చి లీగల్ అగ్రిమెంటు వ్రాసియిచ్చి ది 15-5-42 వ తేదీ లగాయతూ రోజు 1-కి వకవ్యాగిన్ గోడుగాని లేక 200 బస్తాలు గాని సప్లయి చేయవలెను. వివరములు యీ ఆఫీసులో తెలుసుకొనవచ్చును. లోగడ 30-3-42 & 1-4-42 తేదీ టెండరు ప్రకటనకు పై మార్పులతో Extend చేయడమైనది.

వ్రయ్యూరు 15-4-42. } (సం.) వై. వి. కృష్ణయ్య, ప్రెసిడెంటు.
The Vuyyuru Sugar Cane Growers, co-operative Union, Ltd., Vuyyuru.

"పల్నాటి పౌరుషము"

(నాటక) అశోకవనము; రామదాసు; కురంగి (కావ్య) పార్కర్టు 10 అ. పాఠములలో! కావ్యకవిత్వమాధుర్యముచే సామాన్యులనుగూడ మెప్పించువాడు కవి. (కవిరాయముల రామచంద్రరావు, ప్రాడీసేట, గుంటూరు.)

భగవద్గీత-బైబులు-కొరాను

రెండవ ముద్రణము 1028 పుటలు	రు. 2-8-0
శ్రీకృష్ణ వైశ్యావతారము	రు. 2-0-0
మహాపురుషుల జీవితములు	రు. 2-8-0

మూడు ఒకసారి కొనేవారికి రు 4-8-0 పోస్టేజి 1-6-0.
ఎ.వి. రత్నశర్మ, దుర్గాఅగ్రహారం, బెజవాడ.

మహాసూర్యావర్తి

పైత్యరోగాలకు మంచిది
తు॥ 1-కి రు. 5.
ఆర్షరసాయనశాల, ముక్త్యాల.

శ్రీదుర్గాకళామందిరము

బెజవాడ.

21-4-42 మంగళవారం మొదలు

రంజిత్ వారి టాకీ ఫిల్ము

HOLI

హోలి

లేక

కామదహనం

మిస్టర్ మోతీలాలు, మిస్ కుర్షీద్

ఇందుతో ప్రస్తుతము జరుగు యుద్ధరీలుకూడా తెలుగులో ప్రదర్శించబడును.

లివరైట్సుకంపెనీ
తణుకు పుగోదావరి. ట్రిప్లికేన్ మద్రాసు. తెప్పాకులం తిరుచినాపల్లి.

గంటల పంచాంగం

శ్రీచిత్రభానునం॥ వైశాఖ శు॥ సప్తమి
1942 సం॥ ఏప్రిల్ 23 గురువారం
సూ॥ స॥ ఉ॥ 6-42 పున ఉ॥ 6-46 వర్జ్యం
ప॥ 3-23 మొ॥ 5-7 కు.
శు॥ అష్టమి ఏప్రిల్ 24 శుక్రవారం
సూ॥ అ॥ ఉ॥ 7-57 పున్య ఉ॥ 8-38 వర్జ్యం
రా॥ 10-7 మొ॥ 11-49 కు.

ఆంధ్రపత్రిక
1942 సం॥ ఏప్రిల్ 22-వ తేది
బుధవారము

వేవలు అభయము

వేవలు సర్వసేనాని, గతరాత్రి రేడియోద్వారా ప్రసంగించుచు, భారతదేశమును శత్రుదాడులనుండి రక్షించుటకు సంపూర్ణ ప్రయత్నము లొనర్పబడెనని అభయమొసగెను. సంగ్రామ పరిస్థితులు అంధకారబంధురముగ నున్న ప్రస్తుతసమయమున వేవలు సేనాని గావించిన ప్రకటన దుర్బలహృదయులగు వారికి, కొంతధైర్యము గల్గించుననుట నిశ్చయము. కాని, వేవలు సేనాని, ఈ ప్రసంగమున వ్యవహారముల క్లిష్టస్థితి నేమాత్రమును మరుగుపరుపలేదు. శత్రువు లీ సమయమున, ఇండియాపై విమానదాడు జరుపవచ్చుననియు, కొన్నిచోట్ల సైన్యములనుగూడ దింపవచ్చుననియు అంగీకరించెను. కాని, తుట్టతుదకు మిత్రమండలియే విజయమందితీరుననియు, అందుచే, శత్రులు తాత్కాలిక ఆక్రమణలగాంచి అలజడి చెందరాదనియు వేవలు సేనాని హెచ్చరించెను.

మిత్రమండలియొక్క అంతిమ విజయమునందు, వేవలు సేనానికి వలెనే, ఇతరులకు గూడ సంపూర్ణ మగువిశ్వాసము గలదు. కాని అంతిమ విజయములపై ఆశపెట్టుకొని, ప్రస్తుతపరాజయముల చులకన చేయుట వివేకము గాదు. ఈ పరాజయములవలన ప్రజల ప్రాణములకును, ఆస్తులకును అపారమగు నష్టముగల్గును. వానినిగురించి ప్రజలు అలజడి చెందకుండుట మానవసహజముగాదు. ఇండియావంటి దేశము సందర్భమున, శత్రులు దేశమున దిగువరకు వేచియుండుటకంటె, సరిహద్దుల వెలుపలనే శత్రుల నిర్మూలించుటకు ప్రయత్నించుట ప్రభుత్వమువారి కర్తవ్యము. మలయా, సింగపూరులయందు కొన్ని పొరబాటులు జరిగి మిత్రమండలి సైన్యములు వెనుకకు తగ్గవలసివచ్చినను, ఆ పొరబాటులను వెంటనే సవరించుకొనవలసినది. కాని, బర్మాయం దిపుడు జరుగుచున్న పోరాటమును గాంచుచో, అటులసవరించుకొనినటులకనుపింపదు 'బర్మాయంకు, బ్రిటిషు భారతీయ సైన్యములునాల్గు నెలలసంగ్రామముచే అలసిపోయిన వనియు, ఆ రంగముల శత్రులు సైనికబలములను విమానములను గూడ, మనకంటె అధికతరముగ కేంద్రీకరించుకొనగల్గు చుండిరనియు వార్తలు దెలుపుచున్నవి. బర్మా రంగము, జపానుకంటె, ఇండియాకు చాలదగ్గరగ నున్నది. అందుచే, ఈ రంగమున జపానుకంటె మనమే సులభముగ సైన్యమును విమానములను చేర్చుకొనవచ్చును. భారత సైనికాధికారులటులనెందుకు చేయలేదు? బర్మాయందు మనము శత్రుల నిరోధింపగల్గుచో, శత్రులు భారతదేశముపై దాడిని గురించి ఆలోచించుటయే అసంభవమయ్యెడిది గదా!

జపానీయులు ఈ దేశముపై విమానదాడులు సాగించినను, అవిచక్షణగ సివిలు ప్రజలపైనను, వారి ఆస్తులపైనను అనవసరముగ బాంబులు వేయరనియు, ఇంతవరకు వారటులు వేసియుండలేదనియు, వేవలు సేనాని భారతీయులకు ధైర్యము చెప్పెను. శత్రువు లింతవరకట్టి పద్ధతి ననుసరించకపోయినను ఈ దేశమున గూడ వారట్టి పద్ధతిని మానెదరనిచెప్పుటల్లు? శత్రువు లీ దేశమున నెచటనైన దిగి తాత్కాలికముగ ఆక్రమించుకొనిన యెడల, గలుగునష్టమింకను అధికము. అటుల దిగదలచిన ప్రాంతములను శత్రువులే మొదట బాంబులకు గురిచేసెదరు. వారదిగినపిమ్మట మిత్రమండలివిమానములు బాంబుచేయును. ఉభయపక్షములీవిధముగ గుమ్మరించు అగ్నిగోళములవలన, సివిలుప్రజలు అవస్థలు పడవలసియుండును. అందుచే అట్టిస్థితి సంభవింపక పూర్వమే, ఈ దేశమున సిద్ధముగ నుంచబడెనని వేవలుసేనాని దెలుపు విమానబలమునుపయోగించి, బంగాళాఖాతమున ప్రవేశించు శత్రునౌకలు ఈ దేశమును సమీపింపక పూర్వమే వానిని నిర్మూలించుచుండుటుచితముగాదా! అట్టిపద్ధతిననుసరించియున్నచో, ఇటీవల శత్రునౌకలును విమానములును బంగాళాఖాతమున నటుల విహరించియుండగలవా?

భారతదేశరక్షణ సన్నాహములు త్వరితముగ శత్రుదుర్భేద్యములగుచున్న వని వేవలుసేనాని ధైర్యమొసగినిను ఈబలములు ఇంకను తాను అభిలషించినంతగ అభివృద్ధి నందలేదని గూడ వెల్లడించెను. నేటి సంగ్రామములయందు శత్రుల జయప్రదముగ నెదుర్కొనవలెననిన యెడల, ప్రజాబాహుళ్య మంతయును గూడ, శత్రుల ప్రతిఘటించు కార్యములయందు పాల్గొనవలెను. ప్రజలటులు పాల్గొననిచో ఎంతసైనికబలమున్నను గూడ ప్రయోజనముండదు, అందుచే ప్రస్తుతము సంగ్రామమున పాల్గొనుచున్న ప్రతిదేశమును గూడ, తమ ప్రజల నా విధముగ సిద్ధపరచుకొనుచున్నది. కాని ఈ దేశమున మాత్రము అధికారులట్టిపద్ధతి ననుసరించుట లేదు. అధికారులింతవరకును భారతప్రజాబాహుళ్యమును ఆయుధములన నేమోయెరుగని స్థితి యందుంచిరి. అధమము కోస్తాప్రాంతములయందలి ప్రజలకైనను, సైనికశిక్షణ మొసగి, ఆయుధముల సప్లయిచేసియున్నయెడల, వేవలుసేనానిపై గలభారము కొంతవరకు తగ్గియుండెడిది. డాక్టరు ముంజే మొదలగు ప్రముఖులిట్టి యేర్పాటు లొనర్పవలసిన దని విజ్ఞప్తి జేసిరి. కాని అటుల జరుగలేదు. నేటిక్లిష్ట పరిస్థితులయందు గూడ, బ్రిటిషు అధికారులకు, భారతీయులపై ఇంకను అనుమానములే పట్టుకొని బాధించుచున్నవి. వేవలుసేనాని, ఇపుడైనను భారతీయుల కాయుధముల నొసగి, అపారమగు నీ ప్రజాబలమును శత్రునిరోధమున కుపయోగించుకొనవలసిన ఆవశ్యకతను గురించి, బ్రిటిషుప్రభుత్వమును హెచ్చరించునని నమ్మెదము.

వ్యాఖ్యలు-విమర్శలు

అసలు మంచిరోజుల్లోనే చదువుకున్న వాళ్ళకు మనదేశంలో వుద్యోగాలు గాని, వృత్తులుగాని దొరకటం అంతంత మాత్రం. ఇహ ఈ యుద్ధపురోజుల సంగతి ఆడగాలా? నీళ్లు ఎండిపోయిన చెఱువులో కప్పలు బయట పడ్డట్టు వ్యాపారాలు మందగించే సరికి వృత్తులు లేని యువకు లనేకమంది దేశంలో బయలుదేరారు. ఈ నిర్వ్యాపారత్వంవల్ల వ్యక్తులకే గాక, దేశానికి ఎంత అరిష్టమో ప్రభుత్వంవారు గమనించినవారు కారు.

* * *

బొంబాయి ప్రభుత్వంవారీ నిర్వ్యాపారత్వాన్ని తొలగించటానికై కొత్తగా ఒక స్కీము అమలుజరుపుతున్నారు. చదువుకున్నవారెవరైనా స్వతంత్రంగా ఒక పరిశ్రమనుగాని, లేక ఒక వ్యాపారంగాని సాగించదలుచుకుంటే వేయిరూపాయలు మొదలు రెండువేలకు మించని మొత్తాలను ప్రభుత్వంవారు మంజూరుచేస్తారు. ఇందులో సగం మొత్తం విరాళం కిందను, సగం వడ్డీ చెల్లించవక్కరలేని అప్పుకిందను పరిగణించబడుతుంది. ఈ అప్పు అయినా వాయిదాలమీద వసూలుచేస్తారు.

* * *

ఈ స్కీమువల్ల నిరుద్యోగులైన విద్యావంతు లనేకులు తమ కనువైన చిన్న చిన్న పరిశ్రమలు లేక వ్యాపారాలను నిర్వహించుకోటానికి సాధ్యమౌతుంది. ప్రస్తుత దేశ పరిస్థితుల్లో చిన్నచిన్న స్వదేశీగృహపరిశ్రమలు అత్యావశ్యకమై వున్నవి. విదేశాల నుంచి సరకులు రావటం కొన్ని సంవత్సరాల వరకైనా దుర్లభం కాబట్టి దేశీయపరిశ్రమలను అభివృద్ధి జేసికొని, స్వయంసహాయంమీద ఆధారపడక విధిలేదు. కాబట్టి బొంబాయి ప్రభుత్వంవారి ప్రయత్నం మెచ్చదగింది. మదరాసు ప్రభుత్వంకూడా ఇలాంటి స్కీము నొకదాన్ని అమలుజరిపి ఈ రాష్ట్రంలోని నిరుద్యోగసమస్యను పరిష్కరించాలని కోరుతున్నాం.

* * *

రూజ్వెల్టుగారి ప్రతినిధియైన కలనల్ లూయిజాన్సన్ గారు ఢిల్లీలో భారతీయ పత్రికా ప్రతినిధుల సభలో మాట్లాడుతూ భారతదేశంయొక్క సౌఖ్యము, భారత భావిభాగ్యోదయాలే అమెరికాయొక్క సౌఖ్యము, భాగ్యమనిన్నీ, అమెరికా న్యూబాలోనూ, ఫిలిపినులలోనూ మహోదారంగా ప్రవర్తించిందనీ, స్వలాభంకోసం హిందూదేశంనుంచి అమెరికా ఏమీ ఆశించబంలేదనీ ఉదారాశయాలు వెల్లడించారు.

* * *

అమెరికాలో నేటికీ వర్ణభేదం పూర్తిగా నశించలేదు. యుద్ధప్రయత్నాల్లో పాల్గొనటానికి కూడా నీగ్రోజాతివారికెట్టి యిక్కట్టులు కలిగినవో ఈ మధ్యనే వెల్లడి అయింది. ఐనప్పటికీ అమెరికనులు బ్రిటిషువారివలె అంత సంకుచితత్వం కలవారు కారని అంగీకరించవచ్చు. ఫిలిపినుప్రజలకుగల స్వాతంత్ర్యాన్నీ, బ్రిటిషు పరిపాలన కిందవుండే భారతదేశీయుల అధోగతినీ ఈ రెంటినీ పోల్చిచూచినప్పుడు ఈ భేదం స్ఫుటంగా కనిపిస్తుంది.

* * *

బ్రిటిషువారు భారతదేశంమీద కన్నువేయటంలేదని కలనల్ జాన్సన్ గారు చెప్పిన మాటకూడ యథార్థంకావచ్చు. ఐనా, అమెరికన్ ప్రజల యొక్కయు, అమెరికా అధ్యక్షుని యొక్కయు సదుద్దేశాలన్నూ, సానుభూతిన్నీ భారతప్రజలకు అక్కరకు రావలెనంటే, అమెరికా సంయుక్తరాష్ట్రప్రజలు భారత స్వాతంత్ర్యాన్ని గురించి బ్రిటిషువారిపైన తమ పలుకుబడి వినియోగించాలి. యుద్ధనిర్వహణకు బ్రటిషుప్రభుత్వం చాలావరకు అమెరికాసహాయంమీద ఆధారపడివుంది. ఈసమయంలో అమెరికామాట బ్రిటనుకు తలకెక్కుతుంది. భారతసమస్య బ్రిటిషుప్రభుత్వంయొక్క గృహచ్ఛిద్రంగా పరిగణించక, ప్రపంచశాంతికి భారతస్వాతంత్ర్యం ముఖ్యసాధనమని అమెరికా ఏనాడు గ్రహించగలుగుతుందో ఆనాడుగాని అమెరికాయొక్క సద్భావం భారతీయులకు రుజువుకాదు.

* * *

కార్పొరేషనులో ప్రజాప్రతినిధులకూ, కార్యనిర్వాహక వర్గంవారికీ అన్ని విషయాల్లోనూ అన్యోన్యత వుంటేనే గాని కార్పొరేషను పనులు సౌష్ఠవంగానూ, సక్రమంగానూ నెరవేరవు. కౌన్సిలరులు, కమిషనరు యొక్కగాని, కమిషనరు కౌన్సిలరులయొక్కగాని సదుద్దేశాలను శంకించటానికి మొదలుపెట్టినట్టయితే, ఉభయుల అభిప్రాయభేదాలవల్ల పౌరులకు కలగవలసిన ప్రయోజనం మృగ్యమౌతుంది.

* * *

నిన్నటి మద్రాసు కార్పొరేషను సమావేశంలో పల్లావరం క్వారీ పనివారికి ఇండ్లు మార్చుకునేందుకు బత్తాలు యివ్వటాన్ని గురించి ప్రభుత్వంవారి ఈ త్రుగువుపై సభ్యులు చేసిన విమర్శలను కమిషనరుగారు అపార్థం చేసుకుని, కొందరు సభ్యులు కార్మికుల యెడ సానుభూతి వున్నట్టు నటిస్తారనీ, కార్యనిర్వాహకులకు దురుద్దేశాలను ఆరోపిస్తారనీ, కార్యనిర్వాహకులను 'బెదిరిస్తా'రనీ, అన్నారు.

* * *

కార్పొరేషను సభ్యులు కార్యనిర్వాహకుల చేతలను విమర్శించినంత మాత్రాన కార్యనిర్వాహకులు అసహనం చూపించడం అంతమంచిది కాదు. కమిషనరు తన కింది వుద్యోగుల చర్యలను సమర్థించడం అవసరమే ఐనప్పటికీ కౌన్సిలరులుకూడా ప్రజలకు బాధ్యత వహించిన ప్రతినిధులే అని గమనించి, వారి అభిప్రాయాలను సహనభావంతో పరికించడం మంచిది.

భారతసమస్యపట్ల అమెరికావారి సద్భావం

కలనలుజాన్సను ద్వారా రూజువెల్టుపంపిన సందేశం

పత్రికాప్రతినిధులతో కలనలుజాన్సనుసంభాషణ

ఢిల్లీ, ఏప్రెలు 21:—

ఢిల్లీ ప్రెసు అసోసియేషనువారు రూజువెల్టుగారి స్వంత రాయభారి కలనలు లూయిసు జాన్సనుగారి గౌరవార్థము యీవాళ సాయంకాలము విందుచేశారు. ఆ సభలో జాన్సనుగారిలాగు చెప్పారు.

"అమెరికా దేశంలోని ప్రజలున్నూ ఆ ధ్యక్షుడు రూజువెల్టుగారున్నూ భారతీయులకందరికి స్వయంగా తమ సద్భావమును నా ద్వారా తెలుపుతున్నారు. వారు భారతీయుల నభినందిస్తున్నారు అని మీరు మీపత్రికలలో ప్రకటించగోరుతాను.

స్వయంపోషక అమెరికాదేశం

"భారతదేశంలోని యే పదార్థములను కూడా అమెరికావారు కోరడము లేదు. క్యూబాలోను పిలిప్పయిను దీవులలోను అమెరికావారు అవలంబిస్తూవున్న పద్ధతిని మీరు తెలుసుకోవలెను. ప్రపంచంలో అన్ని విషయాలలోను స్వయంపోషకముగా వున్న దేశం అమెరికాదేశం వక్కటే.

భారతీయులందరు సంపదను సౌఖ్యమును కలిగివుంటే అమెరికా దేశీయులుకూడా సంపదను సౌఖ్యమును కలిగివుంటారు.

భగవంతుడు భారతీయుల ననుగ్రహించుగాక

"భగవంతుడు భారతీయుల ననుగ్రహించుగాక" అనే శుభకాంక్షనే రూజువెల్టుగారు నా ద్వారా మీ కందరికీ తెలియజేస్తున్నారు. ఆయన నోటినుంచి వచ్చిన వాక్యమునే నేను మళ్లీ చెబుతున్నాను.

భారత పత్రికల ప్రశంస

అమెరికా పత్రికలవారు భారత పత్రికలవారిని చాలా ప్రశంసిస్తున్నారు. "భారత పత్రికలవా రేవిషయంలోను అమెరికా పత్రికలవారికి తీసిపోరు. వారందరు చాలామంచివారు అని నాతో అమెరికా పత్రికలవారు చెప్పారు.

కృతజ్ఞత

నేను ఇండియాకు వచ్చినప్పటినుంచి భారతీయులందరూ కూడా నాపట్ల చాలా అందరును గౌరవమును చూపుతున్నందులకు నేను మీదేశీయుల కందరికి వ్యక్తిపరముగా కృతజ్ఞతను తెలుపుతున్నాను.

ఇండియా అమెరికాదేశాల అన్యోన్యం

నేను ఇండియాకు రావడంవల్లను నేరిక్కడివిషయాల నెప్పటికప్పుడు అమెరికావారికి తెలుపుతూ వుండడంవల్లను భారతీయుల పట్ల అమెరికావారికి గౌరవభావం చాలా అధికమయింది. ఈ రెండు దేశాలవారికి అన్యోన్యం చాలా అధికమవుతుంది. ఇందుకు నేను చాలా సంతోషిస్తున్నాను. వాకు మీరేమైన సూచనలను చేయగోరినయెడల మీరు నా బసకువచ్చి నాకు తెలుపగోరుతాను. నేను ఢిల్లీలో కొచినుహౌసులో నివసిస్తున్నాను. భారతదేశాభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేయవలెనని నేను మనఃపూర్వకంగా కోరుచున్నాను."

అమెరికను టెక్నికలుమిషన్ అధ్యక్షుడు డాక్టరు హెన్రీగ్రాడీగారున్నూ ఆ మిషను సభ్యులున్నూ సర్ రామస్వామిముదలియారుగారున్నూ ఢిల్లీలో వున్న అమెరికా సైనికవైమానిక దళాధికారులున్నూ మరి పెక్కుమందిన్నీ యీ సభకు వచ్చారు.

రేపురాత్రి రేడియోప్రసంగం

ఢిల్లీ, ఏప్రెలు 21:—

అమెరికాఅధ్యక్షుడు రూజువెల్టుగారి స్వంత రాయబారి కల్నలు లూయిసు జాన్సనుగారు ఎల్లుండి 23 వ తేదీ గురువారము నాడు రాత్రి 8½ గంటలకు ఢిల్లీలో అఖిలభారత రేడియోవారి ఢిల్లీస్టేషనులో రేడియోద్వారా వక ప్రకటనను చేస్తారు. దీనిని ఢిల్లీలో నాలుగు ట్రాన్సుమిషనులున్నూ వ్యాపింపజేస్తాయి. ఈరీతిగా యీప్రకటన ఇండియాలో అన్ని రేడియోస్టేషనులలోను కూడా వినబడుతుంది.

సర్ స్టాఫర్డు క్రిప్సు లండను చేరిరి

ప్రధానమంత్రితో సంభాషణ

లండను, ఏప్రిలు 21:—

సర్ స్టాఫర్డు క్రిప్సుగారు ఇండియానుంచి యీవాళ లండనుచేరారు. ఇండియామంత్రి అమెరీగారు క్రిప్సుగారికి స్వాగతమిచ్చారు.

"నేను మళ్లీ సురక్షితంగా లండనుకు వచ్చాను. నేనిప్పుడేమీ చెప్పదలచుకోలేదు" అని క్రిప్సుగారు విలేకరులతో చెప్పారు. ఈవాళరాత్రి క్రిప్సుగారు చర్చిలుగారితో మాట్లాడారు.

క్రిప్సుగారి సూచనలు

కాంగ్రెసు బులిటిను ప్రకటింపబడును

అలహాబాదు, ఏప్రెలు 21:—

భారతకాంగ్రెసు కార్యాలయమువారు మామూలుగా ప్రకటిస్తూన్న కాంగ్రెసు బులిటినుకి పుడు వక అనుబంధమును కూడా ప్రకటిస్తారు. క్రిప్సుగారి సూచనలకుసంబంధించిన అన్నివిషయాలు దీనిలో వుంటాయి. ఈ బులిటిను ప్రతులను భారత కాంగ్రెసుసంఘ సభ్యుల కందరికీ యిస్తారు. బ్రిటనుమంత్రివర్గంవారి కొత్తప్రతిపాదనమున్నూ దీనినిగురించి ఢిల్లీలో భారతకాంగ్రెసు కార్యసంఘము వారుచేసిన తీర్మానమున్నూ కూడా దీనిలో వున్నాయి:

ఒకగయిడునుకూడా ప్రకటించుట

అలహాబాదులో భారతకాంగ్రెసుసంఘ సభ్యుల నిమిత్తం యిపుడు వేయబడిన పెండాలు, బసలు, భోజనములు, ఆలహాబాదులో చూడదగిన స్థలాలు వీటి నన్నిటిని తెలిసే వకగయిడును కూడా భారతకాంగ్రెసు కార్యాలయంవారు ప్రకటిస్తున్నారు.

ముల్లీ రాయబారాలను జరుపుతారా?

లండను, ఏప్రిలు 21:—

మాప్రత్యేకవిలేఖరి యీలాగు తంతివార్తను పంపాడు.

"సర్ స్టాఫర్డు క్రిప్సుగారు త్వరలోనే లండనుకు వస్తారు గనక బ్రిటను దొరతనం వారు మళ్లీ భారతనాయకులతో రాయబారాలను జరుపుతారా? అనే విషయమును గురించి యిక్కడ పలువురు పలువిధాలుగా చెబుతున్నారు.

కార్మికపక్షం వైఖరి

మంగళవారం నాడిక్కడ బ్రిటిషు కార్మిక పక్షంవారిసభ జరుగుతుంది. ఆసభలో ఇండియాను గురించి చర్చ జరుగుతుంది.

పార్లమెంటులో క్రిప్సుగారు ఇండియాలో తన రాయబారాలను గురించి వక ప్రకటన చేస్తారు. అటుతరువాత దానినిగురించి పార్లమెంటులో చర్చ జరుగుతుంది. బ్రిటను దొరతనమువా రీసూచనను రద్దుచేయగూడదని పార్లమెంటుసభలో లేబరుపార్టీ సభ్యులు చెబుతారు.

ఇండియాలో జాతీయప్రభుత్వమును వెంటనే యేర్పరచవలెనని యీ పార్టీసభ్యులు పట్టుపట్టడం విషయంలో యీ పార్టీవారికింకా యేకాభిప్రాయం కలగలేదు.

కాంగ్రెసువారికోరికలు చాలా న్యాయమైనవి గనక వాటికి వెంటనే అంగీకరించవలెను. అని పార్లమెంటుసభ్యులైన రెజినాల్డు సోరెను నేనుగారున్నూ, కోలుగారున్నూ మరి పెక్కుమందిన్నీ నిర్ధారణగా చెబుతున్నారు. దేశరక్షణవిషయంలో జాతీయప్రభుత్వమునకు అధికారము నియ్యకుండా వారే యుద్ధానికి అన్ని యేర్పాటులను చేయవలెననడం అనుచితము." అని వీరంటున్నారు. లేబరులపార్టీలో తీవ్రవాదులు కూడా యీలాగే చెబుతున్నారు. కన్సర్వేటివు పార్టీలోకొంతమందికి కూడా రాయబారాలు విఫలమైనందుకు చాలా ఆందోళనము కలిగింది. అయినప్పటికీ యీ పార్టీలో మిక్కిలి హెచ్చుమంది మంత్రివర్గమువారి పక్షమునే వోటుచేస్తారు.

"ఇండియామంత్రి కార్యాలయమును రద్దుచేయవలెను. ఇండియానుకూడ ఆధిపత్యదేశాల మంత్రి పరిశీలనలకిందనే వుంచవలెను. అని లండను పైమ్సు పత్రిక వ్రాసింది. కన్సర్వేటివులలో ఆందోళన పడుతున్నవారుకూడా యీలాగే చెబుతున్నారు.

ఆనీగారు గౌహతీ చేరుట

గౌహతీ, ఏప్రిలు 21:—

ఎం. ఎస్. ఆనీగారున్నూ పండిత హృదయనాథ కుంజ్రూగారున్నూ నిన్న సాయంకాలము గౌహతీ వచ్చారు. ప్రవాసుల సౌకర్యాలను గురించి వీరిక్కడి అధికారులతో మాట్లాడుతారు. వీరు నిన్న దిబ్రూగఢు వెళ్లి అక్కడ ప్రవాసుల శిబిరంలోని యేర్పాటుల నన్నిటిని పరిశీలించారు. ఆనీగారు గోపినాథ బార్డోలీగారితో మాట్లాడారు. అసాము గవర్నరుతోకూడా మాట్లాడుతారు. నిన్న ఆనీగారు షిల్లాంగు వెళ్లారు. రేపు మళ్లీ గౌహతీ వస్తారు. తరువాత ఢిల్లీ వెళతారు.

శత్రువును ప్రతిఘటించుట

రాజేంద్రప్రసాదుగారి ప్రణాళిక

ధాన్యపుపంటలను అభివృద్ధిచేయడం రైతులవిధి

పాట్నా, ఏప్రిల్ 21:—

ప్రజలు శత్రువును ప్రతిఘటించుటకు రాజేంద్రప్రసాదుగారొక కార్యక్రమమును సిద్ధపరిచారు. దీనిని అచ్చువేయించి ప్రజలందరికీ పంచిపెడతారు. దీనిలో 11సూచనలున్నాయి. వాటినీదిగువను వివరిస్తున్నాము.

ఆహారపుపంటలు

1. వీలైనంతవరకు రైతులందరు పంటలను చాలా హెచ్చుగా పండిస్తూవుండవలెను. బర్మానుంచి యిండియాకు బియ్యం రాకపోవడమువకజిల్లా నుంచి మరివక జిల్లాకు సరుకులను తీసుకొని వెళ్లుటకు రైళ్లు సమస్యలును గమనిస్తే, దేశమధ్యంలోఉన్న జర్మను ప్రజలు అనుభవించే బాధకములు అత్యల్పమని గోచరించగలదు. దారుణమైన శీతకాలంలో యుద్ధరంగంలో శత్రువును ఎదిరించుచు లక్షలకొలది జర్మనుసోల్జర్లు పోరాడుచుండినప్పుడు వారు తమ ఇళ్లను వాకిళ్లను స్మరించుకొనుచుండిరా? వారు ఏళ్లత్రువుతో పోరాడుచుండిరో ఆశత్రువు జయించిన యెడల మనకదే సర్వనాశన హేతువని గ్రహించవలెను.

పండిత నెహ్రూగారు

గౌహతిచేరుట

గౌహతి, ఏప్రెలు 21:—

పండిత జవహర్ లాలు నెహ్రూగారు నేడు వుదయమున గౌహతిలో పాండుఘాటు స్టేషనుకువచ్చారు. ఆసాము మాజీ ఆర్థిక మంత్రి పకరుద్దీను అహమదుగారు కూడా నెహ్రూగారి వెంట కలకత్తానుంచి యిక్కడికి వచ్చారు. రైలురావడానికి కొన్ని గంటల ముందుగానే వేలకొలది ప్రజలు స్టేషనువద్ద వేచి వున్నారు. గౌహతీ మార్వారీ సహాయక సంఘము, కాంగ్రెసు సంఘము విద్యార్థిసంఘము మొదలైన సంఘాలవారున్నూ అనేకమంది నాయకులున్నూ స్టేషనులో నెహ్రూగారికి ఘనమైన స్వాగతము నిచ్చారు. జవహర్‌లాలుగారు కారులో పకరుద్దీనుగారి బంగళాకు వెళ్లారు. అక్కడ భోజనంచేసి కొంతసేపు విశ్రమించారు. తరువాత కారులో దిబ్రూగఢు వెళ్ళారు. అక్కడినుంచి గోలాఘాటుకు, జోరహాటుకు తేజపూరుకు వెళతారు. గోపినాథ బార్డోలీ, డాక్టరు భువనేశ్వరబారువా గార్లు, మొదలైనవారు చాలామంది కాంగ్రెసు నాయకులున్నూ వర్కరులున్నూ కూడా నెహ్రూగారివెంట వెళ్లారు.

రనాఘాటులో నెహ్రూగారు

ప్రజలకు సలహాచెప్పుట

నెహ్రూగారి రైలు నిన్న మధ్యాహ్నం రణఘాటు స్టేషనువద్ద ఆగగానే చాలామంది ప్రజలు స్టేషను ప్లాటుఫారమునిండ సమావేశమైనారు. అక్కడ నెహ్రూగారిలాగు చెప్పారు.

"ప్రజలందరూ ధైర్యముగా వుండవలెను. తమయిళ్లను గ్రామాలను వదలిపోగూడదు. పిరికిపందలు మాత్రమే యీలాగు చేస్తారు. చీనావారు రణరంగంనుంచి జపానువారిని ప్రతిఘటిస్తూవున్నారు. చీనాదేశ స్వాతంత్ర్యంకోసం వారు మహాత్యాగమును చేస్తున్నారు. భారతదేశ స్వాతంత్ర్యముకోసము భారతీయులుకూడా అలాగే చెయ్యవలెను."

నిరుద్యోగులైన విద్యార్థులకు జీవనాధారము

బొంబాయి గవర్నమెంటువారి స్పెషలు గ్రాంటు

బొంబాయి, ఏప్రిలు 21:—

విద్యాధికులలో నిరుద్యోగులుగా వున్నారు. స్వతంత్రం పరిశ్రమలైనా వ్యాపారమునైనా చేయుటకు వారికిధనమును పెట్టుబడి పెట్టుటకు బొంబాయి దొరతనమువారు నిశ్చయించారు. ఇందుకు కావలసిన పనిముట్లు యంత్రములు మొదలైనవాటినికొనుట వాటిని అమర్చుట, ప్రారంభంలో నష్టమును భరించుట, మూలధనము మొదలైన పనుల నిమిత్తం ఇండస్ట్రీసు డైరెక్టరు ఒక్కొకరికి 1000 రూపాయలకు మించకుండా ధనంనిస్తాడు. దొరతనంవారు స్పెషలు శాంక్షను యిచ్చిన యెడల 2000 రూపాయలకు మించకుండా యిస్తాడు. ఆయిదుగురు కలిసి ఒక వ్యాపారమును చేసు గోరినయెడల రెండువేలకు మించకుండా యిస్తాడు. స్పెషలు శాంక్షనుపుంటే 10 వేలకు మించకుండా ఇస్తారు. ఈ మొత్తములో సగమును మళ్లీ తీర్చవక్కరలేదు. తక్కిన సగమును వడ్డీ లేకుండా దొరతనమువారు బహుమతిచ్చినట్లు భావించి దానిని హాయిదాల ప్రకారము తీర్చవలెను. (ఆ. ప్రె).

నిజధర్మమును పాలించునంతవరకు భారతదేశము అజేయమే అగును

జపాను ఉపద్రవము - భారతదేశరక్షణ

జనరల్ వేవెల్ సమీక్ష

జపానువారి దుష్ప్రచారము, శరణార్థుల అభూతకల్పనలు నమ్మరాదు

అందరు ప్రజల హృదయపూర్వక సహకారము అవసరము



న్యూఢిల్లీ, ఏప్రెలు 21:— ఆల్-ఇండియా-రేడియో ఢిల్లీ స్టేషను నుంచి భారతసర్వసేనాని జనరల్ వేవెల్ ఈక్రింది బ్రాడ్‌కాస్టును గావించెను.

రానున్న ఉపద్రవము

చిరకాలముగ శత్రుభయమనునది ఎరుగక నిశ్చేష్టముగనుండిన భారతదేశమునకు ఆకస్మాత్తుగ తలవనితలంపుగ శత్రుభయము గలిగినచో కొన్నిప్రాంతములందలి ప్రజలు భీతి జెందుట సహజము. అందును ముఖ్యముగ సముద్రప్రాంతములందలి జనులు, తీరమునకు సన్నిహితముగనున్నవారు మరింతభయపడుటకిక్కడనము. రానున్న ఉపద్రవమువల్ల తమకు తమకుటుంబములకు నేమిచేటు మూడనున్నదోయని ఆందోళన జెందుటయు, అధికారులు తగినరక్షణనిస్తుంరో లేదో యని శంకజెందుటయుగూడా సంభవమే.

నమ్మరానివిషయములు

గత కొలదిమాసములుగ వ్యక్తమైన సైనిక పోరాటముల ఫలితములు భారతదేశమును కలతజెందించుచున్నవి. ప్రస్తుత సంగ్రామం ఆరంభమైనప్పటినుండియు యుద్ధ ఉపద్రవములవలన ఎట్టి ఇబ్బందియు లేక భారతదేశము భద్రముగ నున్నది. సామ్రాజ్యసేనలతో కలసిమెలసి, మన భారతసేనలు, లిబ్యా మొదలగు రంగములందు నిరుపమ శౌర్యపరాక్రమములతో పోరుచూ, పశ్చిమదిశనుండి మనకు ఉపద్రవమును ఇంతదనుక లేకుండ జేసినందులకు వారికి మన మెంతయు కృతజ్ఞులము. ప్రాచ్యదిశకు పంపిన మనసేనలు పశ్చిమదిశయందలి సేనలపగిది శత్రువును నిరోధించి, భారతదేశము దాపులకు శత్రువును రాకుండ జేయుదురని తలంచుదము. బర్మా, మలయాలయందు జరిగిన సంఘటనలు భారతీయుల సంభ్రమింపజేయుటలో వింతలేదు. వారి హృదయములందు భీతిని జనింపజేసి, శంకలకు తావునిచ్చినగూడా ఆశ్చర్యముగాదు. అయిన, శత్రువుల ప్రగల్భములు, దుష్ప్రచారముల తోడనూ, సంగ్రామము చెలరేగకమునుపే రంగూన్, సింగపూరులనుండి పారివచ్చిన శరణార్థుల అభూతకల్పనలు భారతప్రజల శంకలను భయమును ఇనుమడింపజేయవచ్చును.

భారమంతయు నాది

"భారతదేశరక్షణ బాధ్యత యావత్తు నాపైనున్నది. ఈ భారమంతయు నా భుజస్కంధములపై వహించెదను. నెరవేర్చలేని వాగ్దానములు జేయుట నా సంకల్పముగాదు. అంతకన్న, ఉన్న అపాయమును కప్పిపుచ్చి లేదని మభ్యపుచ్చుట నా అభిమతముగానే గాదు. రానున్న ఉపద్రవమును మీ కష్టెదుటన, కండ్ల ఎదుట చిత్రించి, దానినెదుర్కొనుటకు ఎట్టి చర్యల గైకొనవలెనో మీకు దెలుపుటయే నా విధి కృత్యమని దలచితిని.

విజయము నిశ్చయము

ఎట్టి ఆరమరయు లేక ముందుగ మీకొక విషయమును జెప్పదలచితిని—ఆత్మరాజ్యముల దౌర్జన్యమును, దౌష్ట్యమును పశుబలమును తుదముట్టించుటలో అంతిమ విజయము ఖండితముగ మనదే-నని నేను వాక్రుచ్చుచున్నాను.

మిత్రమండలి బలము

శాంతినెలకొని, సర్వము భద్రముగనున్న దినములందు బ్రిటిషువారు సోమరులవలె గన్పట్టవచ్చును. ఏమియు తమకుపట్టనట్లు గోచరింపవచ్చును. వారి సంకల్పము అమోఘము. శత్రువున కెతమాత్రము లొంగువారుగారు. వారునిర్జితులు. కష్టము లెదుర్కొన్న కొలదియు, తమ సంకల్పసిద్ధికి మరింతకృతనిశ్చయు లయ్యెదరు.

మన మిత్రమండలియందు నాలుగునిరుపమ పరాక్రమ వీరులగు జాతులుగలవు. ప్రాచీన మహోన్నత సంస్కృతిగలమన వైనీయులకు సంకరమునకు తగినన్ని ఆయుధములు లేకున్నను పడుమంత్రపుసిరిపట్టిన జపానీయులను అయిదేండ్లుగ అద్భుత శౌర్యధైర్యములు నెదుర్చుచున్నారు. కడవరకు వీరిట్టి నిశ్చయముతో నిలువగలరని మనము నమ్మవచ్చును. కనివినిఎరుగని శత్రు ఉన్మత్తమును యుక్కువోవని శౌర్యముతో ధైర్యముగ నెదిర్చి జర్మనుల కనిమిషనుచున్న ఏకాలమున గాని శత్రువుకు ప్రవేశ మొసగని రష్యను వీరులు మన అండనున్నారు. వారి ఓర్పు ప్రశంసనీయము. ఇక అమెరికను మిత్రులు, తమకున్న అంతులేని బలమును వారిశక్తితో నున్నంతవరకు మన పరమెనర్వ సంసిద్ధులై యున్నారు. అందుకు తగిన సూచనలప్పుడే మనకు కనపడుచున్నవి. ఒకసారి మీకు ఆశ్రయమిచ్చి మధ్యమార్గమున వారు వదలువారని మీ రెన్నటికి భయముజెంద పనిలేదు. ఇంతఁబలము మన యండనుండగ విజయము విషయమై మీకెట్టి జంకును ఉండనవసరము లేదు. అది ఎప్పుడు, ఎటుల అనునదే మన కిప్పటి ప్రశ్న.

ఉభయసేనల బలాబలములు

భారతదేశమును రక్షింపనున్న సేనల బలము, పరాక్రమమును గూర్చి నేను నమ్మకముగ మీకు వాగ్దానము జేయుదును. మలయా బర్మాలలో సంఘటిల్లినఅపజయములు భారత బ్రిటిషు సైనికులకు గల మీ విశ్వాసమున చలింపనీయరాదు. అంతమాత్రమున జపాన సయినికులు మనవారికంటె ఉత్తమశ్రేణికి చెందినవారని ఊహింపబనిలేదు. ఆయారంగములందు మన ఆపజయములకు దారితీసిన కారణములను సేనిట చర్చింపబూనను. దానివల్ల నేర్చుకొనవలసిన గుణపాఠమును గైకొంటిమి. అట్టి తప్పులు తిరిగి జరుగకనీ సేనాధిపతి చూచుచున్నాను. జపానుసైనికులు గట్టి పట్టుతో పోరాడువారు. బాగుగనే పోరాడుదురు. ముష్టాముష్టిగగాని ద్వంద్వ యుద్ధమునగాని మనవారిదే పైచెయ్యి. సమానబలమైనచో మనదేగెలుపు. నాల్గుమాసములుగ, అత్యధిక సంఖ్యాకులుగవచ్చి పడుచున్న శత్రువుల నిరోధించి ఇంతకాలము నిర్వక్రపరాక్రమముతో బర్మాలో మనవారుపోరాడుచున్నారనిన వారిశక్తికి, యుక్తికి వేరు బుజువేమి గావలెను?

భయము అతిశయింపబడినది

ఇక భారతరక్షణకు వత్తము. మనకు వెంటనే రాగలది విమానదాడి. శత్రువిమానములు పట్టణములపైనను, నగరములపైనవచ్చి సంచరించుచున్న దాడివల్ల కలుగు అనర్థములు అతిశయింప జేయబడినవి. యుద్ధమునకు పూర్వము ఊహించి వ్రాసిన వ్రాతకాండ్రు, శత్రుదాడివలన సర్వనాశనము జరుగగలదని జోస్యము జెప్పవచ్చిరి. రాటర్‌డాం, బ్రిటిషు దీవులందలి కొన్ని నగరములపైనను, జర్మను క్రూరులు చూపిన క్రూరత్వము భయమును పెంపొందింపచేసియుండ వచ్చును. అటు ప్రజలలో భయమును అతిశయింపజేసి, వారి ధైర్యమును జెడగొట్టుటయే శత్రుసంకల్పము. అంతమాత్రమున బ్రిటిషువారు, డచ్చివారు బెదరిపోలేదనియు, దానితో వజ్ర సంకల్పులైరనియు గుర్తింపవలెనని కోరుచున్నాను.

ధైర్యమును చెడగొట్టగలరు

యుద్ధములో ప్రజల ధైర్యమును చెడగొట్టుట ఒక ప్యూహము. శరణార్థుల కల్పిత గాథలను లేక, అతిశయ కథలనుడు దేశమంతయు వ్యాప్తి చెందినవి. ఆపాయమును ఈ రక్షణార్థులు మరింత అతిశయింప జేయుదురనియు, వీరి మాట నమ్మవలదనియు, నామనవి. అట్లని రానున్న ఉపద్రవ ప్రాధాన్యమును తక్కువ అని మభ్యపెట్టుట నా పని గాదని మరల దెలుపుచున్నాను.

ఉపద్రవము స్వరూపమును మీకు దెలుపుటకు కొన్నిఉదాహరణలను మీకు దెలిపెదను.

కొన్ని ఉదాహరణలు

గ్రేటుబ్రిటనుపై జర్మనీ పూనుకొనినటులుగాని, జర్మనీపై బ్రిటను సాగించుచున్నట్లుగాని జపానువారు భారతదేశనగరములపై బ్రహ్మాండముగగాని, పరుషగగాని దాడి సలుపజాలరు. సింగపూరు పతనమునకు పూర్వము సేనచ్చటనుంటిని. జపాను ఉపయోగించగలిగినంత బలమంతయు కూర్చుకొని అప్పుడు సింగపూరుపై విమానదాడి సలుపుచుండెను. అంత భారీఎత్తున భారతదేశమందలి ఏ లక్ష్యముపైగాని వారు దాడిసలుపుట అనూహ్యము. ఆయినను సింగపూరులో చెప్పదగినన్నష్టము జరుగలేదు. తగినంతగ రక్షణలేకపోయినను, పౌరులు, సైనికులనష్టము కొలదిగనే యుండెను. ఇంతవరకు పౌరులపై జపానువారు ఇష్టము వచ్చినట్లు బాంబులువేయుట అరుదుగ చూచితిమి. అది వారి ప్రయోజనమునకు అనువగుచో అటుల చేయుటకును వారు వెనకవరనుటకు సందియములేదు. రంగూన్ లో గూడా అటులనే జరిగెను. రంగూనులో ఒక్కతూరి మాత్రము ప్రజలు ఇండ్లలోనికి పోయి రక్షణతీసుకొనకపోవుటవల్ల. చాల హెచ్చుగనే నష్టములు కలిగెను. ఎ. ఆర్. పి. నిబంధనలకు పాల్పడి ప్రజలు జాగ్రత్తగ వర్తించుచుండినచో మనకు కలుగు నష్టములు హెచ్చుగనుండవని నేను గట్టిగ చెప్పుచున్నాను. ఎ. ఆర్. పి. నిబంధనల పాలించినచో, విమానదాడివల్ల హెచ్చుధ్వనియు, దుమ్ముచేరుటయు, ప్రాణనష్టము గాని, క్షతుల సంఖ్యగాని అంతగ నుండదని దెలుపుచున్నాను.

విమానదాడుల రక్షణ

నేను దెలుపు రెండవ ప్రధాన అంశము. మన పోరాటవిమానములు, శత్రువిమానములు నెదుర్చుట విమానధ్వంసకశతఘ్నులు భారతదేశమందు హెచ్చు ఉపద్రవమున్న ప్రాంతమున సిద్ధము జేసియుంటిమి. వీటివలన ఇతరచోట్ల జపానువారు పొందిన నష్టముకన్న ఇక్కడ హెచ్చునష్టమును పొందగలరు. సింహళము నందలి కొలంబో, ట్రిన్‌కోమలీ నగరములపై జపాన్ విమానములు ఇప్పటికే కోలుకొనలేని నష్టముల పొందియున్నవి. రంగూన్‌పై వచ్చినటుల హెచ్చువిమానములు ఆ ప్రాంతములపై వచ్చినను వారికదే గతి పట్టినది. మన బలము భారతదేశమందంతటను దిన దిన ప్రవర్ధమానమగుచున్నది. నేను కోరినంత ప్రబలముగ మనరక్షణ లేక లేకపోవచ్చునాక! కొన్నివారముల క్రితము మన కున్న బలముకన్న ఇప్పుడు మనబలము హెచ్చినది. కొన్ని మాసముల క్రితము విమానదాడి జరిగియుండిన, మనకు నిజముగ శరణరక్షణ లేకయే యుండెడిది. ఇతకన్న కొలదిరోజులలో మనబలము ఇనుమడింపజేసుకొనగలము. ముఖ్యముగ రక్షణకు కావలిన అవసరములు మూడు:—పోరాట విమానములు, విమానధ్వంసకశతఘ్నులు, ఎ. ఆర్. పి ఏర్పాటులు, ప్రజల ధైర్యము శిక్షణాయుత వర్తన - వీటన్నిటియందు ముఖ్యముగ ప్రజల శిక్షణాయుత వర్తన అత్యంతము ప్రధానతమ మైనది.

శత్రుదాడుల విధము: నిరోధము

అపాయము రానుండుటసత్యమే. అయితే వెంటనే ఎట్టిప్రమాదములేదు. సముద్రముపై నుండియు, భూమిపైనుండియు, శత్రువు రావచ్చును. భారతదేశ సముద్రతీరప్రాంతములకు ఉపద్రవమున్నదనుట స్పష్టముగనే కనిపించుచున్నది. శత్రువులు ఏప్రాంతమునగాని భారతదేశమున దిగుటగూడా సంభవమేనని గూడా తెలియుచునే యున్నది. మిత్రమండలిరాజ్యములు శత్రువును హిందూమహాసముద్రముదరి రాకుండజేయుసమయము అనతికాలమునసే రాగలదు. అంతవరకు శత్రువు భారతభూమిపై దిగుటకు ప్రయత్నింపవచ్చును. భారతదేశపు విశాల సముద్రతీరము పొడుగునను రక్షణ పంక్తుల నిర్మించుట దుర్ఘటము. అటులచేయుట నా సంకల్పముగూడా గాదు. భారతదేశము బలవత్తరమైన విమానబలముచే సర్వథా రక్షింపబడగలదు. మనతీరమునకు రాప్రయత్నించుచున్న శత్రువావ ఏదిగాని పనిగట్టబడిన వెంటనే మన విమానములపోయి దానిని నాశనము చేయగలవు. ఏప్రాంతమునగాని శత్రువు దిగనున్నాడనిగాని, దిగుచున్నాడనిగాని తెలిసినవెంటనే ప్రచండసైన్యమును బంపి శత్రువును పారద్రోలగలము. ఇందులకై మన విమానబలము, సైనికబలము బలమునందును, సంఖ్యయందును గూడా పెంపొందింప బడుచున్నవి.

అపాయము భాయము

మనకు రానున్న అపాయము స్పష్టముగ కనిపించుచునే యున్నది. అది విపరీతముగ గూడా చూపట్టుచున్నది. ఆపదలోనున్న సేనాని శత్రువుల భ్రమ ప్రమాదములను గూడా కనిపెట్టుట లాయభీయగును. జపాను విమానములు సైన్యములు రాలసిన దూరమెంతయున్నదో ఒకపరి ఆలోచన పరికింపుడు. వారి యుద్ధరంగమెంత విశాలవ్యాప్తమైనదో కనుడు. ఇండియాకు జపాను దేశములకు గల రహదారుల కష్టసుఖములను ఆలోచింపుడు. వారు జయింప వాంఛించుచున్న విశాల భారతవర్షమును చిత్రించుకొనుడు. భారతదేశముపై వారు దాడిగావించుట సంభవమే అవవచ్చును. తాత్కాలికముగ వారు కొంత ప్రదేశము నాక్రమించినను ఆక్రమింపవచ్చును. ఏమి పంథించినను భారతదేశము తన నిజధర్మమును నెరవేర్చు పర్యంతము అజేయముగ నుండగలదు.

ఆశాజనకమైన భవిష్యత్తు

భవిష్యత్తు విశ్వాసజనకముగ నుండునట్లు

(6 వ పేజి చూడుడు)

సోవియటు విజయములు

కెరేలియను రంగమున నాజీలకు విశేషనష్టము

స్మాలెన్స్కు రంగములో రష్యావారిపోటు

జర్మనుసేనల వెనుక సోవియటు చర్యలు

మాస్కో, ఏప్రెల్ 21:— నేడు రేడియో ఈక్రిందివార్త ప్రకటించెను:—

కెరేలియను రంగమునందు సోవియటు సైనికులు స్థానికమగు మరియొక విజయము పొందిరి. రెండురోజుల పోరాటములో 'ఎన్' దళము ఘోరమగు శత్రుదాడులను తిరుగగొట్టెను. వారు 1180 నాజీలను నామరూపములు లేకుండచేసిరి. సీనియర్ లెఫ్టినెంటు బారనోవు క్రిందయుద్ధముచేయుచున్న ఒకదళము బాహాబాహీ యుద్ధములో ఆనేకమంది శత్రువులను హతమార్చిరి. తుపాకులు కాల్పుచు 5 గురు ఒక్క రోజులో 106 జర్మనులను బలిగొనిరి.

స్మాలెన్స్కు రంగమున పోటు

స్టాక్‌హోం, ఏప్రెల్ 21:— స్మాలెన్స్కు రంగమున సోవియటు సైన్యము ఫిరంగికాల్పులనడ్డము చేసుకొని శత్రువులపై దాడిగావించుచున్నదని అత్యరాజ్యములనుండి ఇచ్చటికి వచ్చిన వార్తలవలన తెలియుచున్నది. వసంతకాలము ప్రారంభముకాగానే నేల బురదగానుండుటచే ఆడి ప్రదేశములందలి ఈబాడేలో జర్మను సైనికులకు కాలుమెదలింప శక్యమగుటలేదు.

జర్మనులవెనుక సోవియటు సైనికుల చర్యలు

మాస్కో, ఏప్రెల్ 22:— జర్మనుసైన్యముల వెనుకతట్టు సోవియటు సైనికులు చేయుచున్న పనులను సోవియటు అర్ధరాత్రి ప్రకటనము తెలుపుచున్నది. సోవియటు సైనికులు జర్మనుల వెనుక పోరుచుండుటచేత జర్మను స్థావరములను భేదించుకొని సోవియటువారి రెంతో ముందుకు పోయి రోగ్రహింపవచ్చు. ప్రకటన ఈ క్రిందివిధముగా నున్నది.

మధ్యరంగమున జర్మను సయినికులను వెనుకతట్టుగా యుద్ధము చేయుచున్న ఒక దళము ఒక జనావాసము నందలి జర్మనుసేనపై దాడిగావించెను. ఇరుపక్షములవారు నష్టపడుటతో పోరాడిరి. శత్రుపక్షమున 800 మరణించిరి, 600 మంది గాయపడిరి తరువాత జర్మనులు కాలికి బుద్ధిచెప్పిరి శత్రువునుండి మన సైనికులు 6 మరఫిరంగులను, చాల రైఫిల్సు, ఆటొమాటిక్సు అను ఆయుధ విశేషములను, నాల్గు రేడియోలను, ట్రాన్సు మిటర్లను, 8 ఆహార, పశుగ్రాస భాండారములను, 129 గుఱ్ఱములను, 400 వాగనులను ఇతర యుద్ధసామగ్రి పట్టుకొనిరి. మరియొక దళమునందలి మనవారు జర్మను సప్లయి రైలు బండిన అడ్డగించి, 106 జర్మను వాగనులను (సరుకులు తీసికొనిపోవు రైలు పెట్టెలు) తమదళముపద్దకు చేర్చిరి. ఈవాగనులలో సైనికులకవసర్యు టపా, ద్రవ్యము, పత్రములు కలవు.

జర్మను విమానాశ్రయముపై దాడి

సోవియటు బాల్టిక్ నౌకాదళ విజయము

మాస్కో, ఏప్రెల్ 21:— బాల్టిక్ సముద్రమునందలి సోవియటు నౌకాదళమునకు జెందిన విమానములు ఒక జర్మను విమానాశ్రయముపై దాడిగావించి, భూమిమీద 15 జంకరు విమానములను నాశము చేసిరి. ఇవిగాక ఒక జర్మను ఫైటరును గూడ కూల్చిరి, అని సోవియటు న్యూస్ ఏజన్సీవార్త తెలుపుచున్నది.

అమెరికా ఆయుధోత్పత్తి

వేసికొన్న అంచనాలను మించిపోయినది

విజయము తప్పదను సూచన

వాషింగటను, ఏప్రెలు 22.— అనుకొన్నదానికన్న చాలా ఎక్కువ యుద్ధసామగ్రిని అమెరికా సంయుక్తరాష్ట్రములు తయారుచేసిన దని ఆదేశపు పార్లమెంటు (కాంగ్రెసు) ప్రతినిధులసభలో క్లారెన్స్ కానన్‌గారు నెల్లడించిరి. 1900 కోట్ల డాలర్ల మొత్తము యుద్ధసామగ్రి ఉత్పత్తికై ఏరీతిగా వినియోగింపబడుచున్నదో వివరించు నివేదికను వీరీసభలో ప్రవేశపెట్టిరి.

"అమెరికా సంయుక్తరాష్ట్రము లెంత ఎక్కువ యుద్ధసామగ్రి తయారు చేయుచున్నదో తెలిసినవారికి దిగ్భ్రమ కలుగకమానదు. మా దేశంలో ఇంత త్వరలో యుద్ధపరిశ్రమ లింత ఎక్కువ పని కొనసాగించు నని కలలోనైనను అనుకొనలేదు. ఈ పరిశ్రమల నుండి యుద్ధసామగ్రి ప్రవాహరూపముగా వచ్చుచున్నదనుటలో అతిశయోక్తి ఏ మాత్రమును లేదు. మేము మొదట కార్యక్రమము ఏర్పరచినపుడు ఇంత ఉత్పత్తి జరుగునని ఊహించలేదు. యుద్ధావసరములకై ఇంత అచిరకాలములో మా దేశపు పరిశ్రమలు వృద్ధిపొందిన రీతిగా మరి యే దేశములోను ఎప్పుడును వృద్ధిపొంద లేదని ఘంటాపథముగా చెప్పవచ్చును. విజయము తప్పదు." అని కానన్‌గారు ప్రసంగించిరి.

మిత్రమండలి సైనికాధికార వర్గము

మాక్‌ఆర్థరు నియామకము

చైనాపత్రికల సంతసము

అధికారవర్గములో ఇరువురుమాత్రం ఆస్ట్రేలియనులు

మెల్బోర్న్, ఏప్రెల్ 21:— ఆస్ట్రేలియాలోను, పసిఫిక్ నైరుతిప్రాంతంలో ఇతర దేశములలోను గల మిత్రమండలి సేనలకును, నౌకావిమాన బలములకును సర్వాధిపతియగు మాక్‌ఆర్థరుగారి క్రింద పనిచేయు అధికారవర్గములో ఎవరెవరుండరో వారి పేర్లు ప్రకటింపబడినవి.

అధికారవర్గంలో అమెరికను

వీరిలో నలుగురు మాక్ ఆర్థరుగారితో ఫిలిప్పైన్సులో పనిచేసిన అమెరికనులు. వీరి పేర్లు సతర్లెండు, మార్షలు స్టివర్సు, విల్లాబీ, అధికారవర్గములో ప్రధానాధికారి సతర్లాండుగారు. తరువాతి అధికారి మార్షల్ గారు. వీరు డెప్యూటీ చీఫ్ ఆఫ్ స్టాఫ్.

స్టివర్సు, విల్లాబీగార్లు ఆ క్రింది అధికారుల శ్రేణికి చెందినవారు. విల్లాబీగారు శత్రు రహస్యములను కనిపెట్టుటకు సంబంధించిన కార్యములకు అధికారి. స్టీవర్సుగారు సైనికులకు సంబంధించిన విషయములను చూచుకొనుచుందురు.

క్రింది అధికారులలో ఇతరులలో స్టీఫెన్ జె. చేంబర్లేను, విట్లాక్‌ఫిచ్‌గార్లు కలరు. స్టీఫెన్ గారు సైనికశిక్షణకు యుద్ధము నడుపు విధమునకు సంబంధించిన వ్యవహారములను చూచుకొందురు. సైనికులకు ఆయుధములు ఆహారపదార్థములు ఇతర సప్లయిలు అందునట్లు చూచుభారము విట్లాకుగారిది.

ఫిచ్‌గారు అడ్జుటెంటు జనరలుగా పనిచేసెదరు.

ఇరువురు ఆస్ట్రేలియనులు

అధికారవర్గంలో ఆస్ట్రేలియను లిరువురు మాత్రము కలరు. వారు డ్యూరెంటు రోగర్సుగార్లు. వారు విదేశీయుద్ధరంగములలో పనిచేయు ఆస్ట్రేలియను సైన్యమునకు సంబంధించినవారు.

డచ్ ప్రతినిధి

అధికారవర్గంలో డచ్‌ఈస్టిండీసు ప్రతినిధి సాండ్బర్గుగారు. వీరిటీవల ఆస్ట్రేలియన సైనిక కేంద్రములో అధికారిగా పనిచేసియుండిరి.

బ్లేమీ, బ్రెట్‌గార్లు లేరు

పసిఫిక్ సైబుతిప్రాంతంలో, మిత్రమండలి భూసైన్యములకు సర్వసేనానిగా నుండు బ్లేమీగారినిగాని, నౌకాదళాధికారియగు లీగారినిగాని విమానదళాధికారియగు బ్రెట్‌గారినిగాని ఈ అధికారవర్గములో చేర్చుకొనలేదు. కాని వీరు మాస్టరు, యుద్ధనిర్వహణ విధాన నిర్ణయాధికారిగా అధికారవర్గములో నుండు చేంబర్లేనుగారికి తోడ్పడెదరు.

బ్లేమీగారికి క్రొత్తపదవి

సహాయ సర్వసేనాని పదవి బ్లేమీగారికిచ్చెదరని అనుకొనుచున్నారు.

యుద్ధప్రకటనలను వెలువరచుభారం

ఇతరకు పసిఫిక్ నైరుతి ప్రాంతములో యుద్ధక్రమమును వర్ణించు ప్రకటనలను ఆస్ట్రేలియా ప్రధాని కర్టిను గారు వెలువరచుచుండిరి. ఇప్పుడా భారము సైనికాధికారవర్గముపైనపడినది.

చైనాపత్రికల సంతసము

చంకింగు, ఏప్రిలు 21:— మిత్రమండలి దేశములు కలసి సమష్టిగా ఒక సైనికాధికారవర్గ మేర్పరచుకొనినందుకు చైనాలో ప్రముఖపత్రికలగు సాయంగ్పో, ఇషీపో, సిఓవాక్‌పోలు సంపాదకీయములు వ్రాసినవి.

అధికారవర్గ ప్రకటన

క్రొత్తగా ఏర్పడిన మిత్రమండలి సైనికాధికారవర్గము యుద్ధక్రమమును గురించి మొట్టమొదటి ప్రకటనను వెలువరచినది. నిన్న డచ్ ఈస్టిండీసు, న్యూబ్రిటను, న్యూగినీ టిమూరులలో జపానుసైనిక స్థావరములపై మిత్రమండలి విమానములు జరిపిన దాడులను ఫిలిప్పైన్స్ యుద్ధవిశేషములను ఆప్రకటన వివరించుచున్నది.

జపాను సేనలు వెనుకకు తరిమివేయబడినవి

యానాంగ్‌యాంగ్‌వద్ద చీనాసేనల విజయము

పియాన్‌మన్నా, బాలాకేలవద్ద పోరాటము

చంకింగు, ఏప్రెల్ 21:— చీనాసేనలు జపానుసేనలను, గ్వంఘము గావింపబడి యుండిన నూసెగనులకు కేంద్రస్థానమగు యానాంగ్‌యాంగు దక్షిణముగా మూడుమైళ్లు తరిమివేసిరని ప్రకటించుచు ఒక చీనా సైనికాధికారి యిట్లు చెప్పెను.

ఈ విజయము సమకూర్చిన చీనాదళమును తూర్పు బర్మానుండి ఐరావతి రంగమునకు పంపిరి. గతవారము జపానువారు యానాంగ్‌యాంగును పట్టుకొన్నప్పుడు ఈ దళము నూసెగనులకు ఉత్తరమున 7 మైళ్ల దూరము వచ్చియుండెను. పోరాటములో ఒక చీనాదళ నాయకుడు హతుడయ్యెను.

సిట్టాంగ్ రంగము

సిట్టాంగ్ రంగము లోడియన్ మన్నా చుట్టు చీనా జపానుసేనలకు పోరాటంజరుగుచున్నది. పియన్‌మన్నాకు 7 మైళ్ళ పశ్చిమమున గూడ పోరాటము జరుగుచున్నది.

సాల్వీన్‌రంగమున బాలాకేవద్ద పోరాటము జరుగుచున్నది. ఈ బాలాకే టాంగూకు ఆగ్నేయంగా 60 మైళ్లదూరమునున్నది."

సాల్వీన్ ఉపనది ఒడ్డున వెళ్లుచున్న జపానుసేనలతో చీనాసైనికులు యుద్ధము చేయుచున్నారు.

టోకియోను బాంబుచేసిన విమానములు చీనా వచ్చినను వార్తల విషయమై ప్రశ్నింపగా సైనికాధికారి ప్రత్యుత్తరమొసంగ నిరాకరించెను.

టాంగ్వింగీ యింకను మిత్రమండలివారి వశముననున్నది

లండన్, ఏప్రిల్ 21:— ఐరావతీ సాల్వీన్ నదులమధ్యగా వెళ్లు రైల్వేమీదనున్న టాంగ్వింగీ యింకను మిత్రమండలి సేనలపరమ నున్నట్లు నేడు లండనులో తెలియవచ్చెను.

ఐరావతీరంగమున విజయము

న్యూఢిల్లీ, ఏప్రిలు 21:— అధికారులు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు:—

నిన్న ప్రకటనలో తెలియజేసిన పోరాటమునందు గొప్పవిజయము చేకూరెను. మనకవచిత దళములకు చీనాసైనికులు బాగుగా సహాయం చేయుటవలన ఆ రంగమునందలి మన ప్రధానసేనలు పించాంగుకు అడ్డముగా ఉపసంహరించుకొన గలిగెను. చీనాసేనలు యిప్పుడు యానాంగ్‌యాంగు నాక్రమించుకొని యున్నవి. మరల ఆచ్చట యుద్ధము జరిగినట్లు తెలియలేదు.

బాలాకేలాయికా ప్రాంతము

బాలాకేలాయికా ప్రాంతములో జపానుసేనలు మనసేనలను యెక్కువగా ఒత్తిడి చేయుచున్నవి. జపానుసేనలకు సహాయంగా నిటీవలనే కొత్తసేనలు వచ్చియుండెను. జపానుసేనలను మనవారు పట్టుదలతో ప్రతిఘటించుచున్నారు.

జపాను విమాన నష్టములు

నిన్న ఉత్తరమున నున్న ఒక విమానాశ్రయముపై ఎమెరికను వాలంటీరుదళ వైమానికులు ఒక జపాను విమానమును పడగొట్టిరి.

(అ. ప్రె)

బర్మాకు విమానసహాయ మత్యవసరము

చీనామంత్రి విజ్ఞాపన

బొంబాయి, ఏప్రెలు 21:— బర్మాయందు పోరాడుచున్న సేనలకు వెంటనే విమానసహాయ మవసరము. చీనాలో వసంతకాలపుపంట బాగున్నదనది అని ప్రకటించుచు, చీనా ప్రచారశాఖ మంత్రి డా॥ వాంగ్ షీ - చేగారిట్లు చెప్పిరి:—

పెసిఫిక్ నైరుతిదిక్కున జనరలు మౌకార్థరు నాయకత్వము క్రింద సేనలను బలపరుచుట అందరితో బాటు చీనాకుగూడ సంతసము కలిగించినది. దీనికితోడు ఆస్ట్రేలియాకు క్రొత్తసేనలుగూడ వచ్చినవి. ఈ కారణములచేత పెసిఫిక్ నైరుతిలో మిత్రమండలి స్థితి తప్పక బాగుపడును.

చీనా సైనికుల ధైర్యసాహసములు

గతవారము బర్మాలో పోరాటము ఆగకుండ జరిగెను. త్వరలోయింకా ఘోర యుద్ధములు జరుగవచ్చును. విమాన బలము తక్కువగా నున్నను మన సయినికులు ధైర్యోత్సాహముతో పోరాడిరి. శత్రువు పురోగమనము నరికట్టవారు కృతనిశ్చయులై యున్నట్లు యుద్ధరంగము నుండి వచ్చుచున్న వార్తలవలన తెలియుచున్నది. (అ. ప్రె.)

నార్వేపై బ్రిటిష్ దండయాత్ర

హిట్లరు భయము: నార్వేలో జర్మను సైనికసంచలనం

బ్రిటిష్ అభిమానులైన నార్వేప్రజలకు ఫెరసాలలో శిక్షలు

సముద్రతీర రేవులన్నింటిలో ముండ్లతీగెల కంచెలు

లండను, ఏప్రెల్ 21:— నార్వేపై బ్రిటిష్ వారు దండయాత్ర సాగించెదరనుభయము హిట్లరుకు కలిగినది. అందువల్ల నార్వేకోస్తాఅంతటను జర్మను సేనలను ఏర్పాటుచేసి బందోబస్తుచేయుచున్నాడు. అచటకుపంపబడిన కొత్తజర్మను సేనలకు టాంకులు వగైరా ఆధునికయుద్ధాయుధసామగ్రులు సప్లయి చేయబడియున్నది. సేనలదిగుటకు వీలైనచోటులు ప్రదేశము లన్నింటి చుట్టను ముండ్లతీగెల కంచెలను బిగించియున్నారు.

ట్రాండ్‌హీములోను, వార్విక్కులోను, బోడోయి ద్వీపకల్పములోను జర్మను మెట్టపటాలములయొక్కయు జర్మను నౌకాదళం యొక్కయు సంచలన యెక్కువగానున్నది. అవి చాలాసమర్థమైన దుర్గమప్రదేశములుగా చేయబడినవి.

మాస్జోయెను నుండి బోండోయి వరకు రైలుమార్గము పెంపుచేయబడినది. చాలామంది కార్మికులు నిర్బంధవిధిగా పటాలపు సర్వీసులలో చేర్చబడిరి. బ్రిటిష్‌వారి యెడల అభిమానం వహించిన నార్వేప్రజలను జర్మను అధికార్లు దండించుచున్నారు. నార్వేలోని స్కూలుటీచర్లు, వ్యాపారస్థులు, పాదరీలు, లాయర్లు, పత్రికా సంపాదకులు, ఇంజనీర్లు, ఫ్యాక్టరీలలోని పనివాండ్లు వందలకొలది ఫైదులో వేయబడిరి.

బ్రిటిష్ యుద్ధవ్యవహార శాఖా పునర్నిర్మాణం

బ్రిటిష్‌ప్రధాని నూత్నవ్యవహార విధానము

శత్రువ్యూహనిర్ణయ కమిటీ: బ్రిటిష్‌కర్తవ్య నిర్ణయాధికారవర్గము

లండన్, ఏప్రిల్ 21:— బ్రిటిషుప్రధానియగు చర్చిలుగారు నేడు పార్లమెంటుకొక శ్వేతపత్రమును నివేదించిరి.

బ్రిటిషువారి వేర్వేరు యుద్ధవ్యవహారశాఖలు ఏవిధముగా సహకారముతో సహచరించి పనిచేయవలెనో యా శ్వేతపత్రములో నిరూపింపబడిన ప్రణాళికలో కలదు.

యుద్ధమును ఏవిధముగా సాగింపవలెనో బ్రిటిషు మంత్రివర్గము నిర్ణయించును. వివిధ వ్యవహారశాఖాధిపతులు మంత్రులకు సలహాదారులుగా నుందురు. యుద్ధకార్యములను నిర్ణయించెడి యీ వ్యవహారశాఖలలో యీక్రింది శాఖలుండును. 1. యుద్ధతంత్ర నిర్ణయశాఖ, 2. యుద్ధకార్యములను అమలు జరిపేశాఖ, 3. భవిష్యత్తు కార్యాలోచన శాఖ.

మున్ముందు ఏయే యుద్ధావసరము లెట్లుండునో నిర్ణయించుటకు రాజకీయ విషయములన్నూ, ఆర్థికావకాశములన్నూ గమనించవలెను. అందువల్ల యీ జాయింటు యుద్ధకార్య నిర్ణయమండలిలో విదేశాంగమంత్రి కార్యాలయ ప్రతినిధి యొకడును, యుద్ధమంత్రులు కూడా దానిలో చేరియుండును. రాజకీయయుద్ధకార్యవర్గము వారు కూడా చేరియుందురు. స్వదేశరక్షణ శాఖవారు, రవాణాశాఖవారు వీరందరికి మర్యాదస్థులైన ఆఫీసర్లు కూడా ఇందులో చేరియుందురు.

శత్రువులయొక్క పోకడలను గమనించుటటిటివం పబుకమిటీ ఒకటి యుండును. జాయింటు యుద్ధకార్య నిర్ణయకమి

బంజరుభూములను బీదలకు ఇవ్వవలెను

చిన్న ఇరిగేషను స్కీములను వెంటనే పూర్తిచేయవలెను

పంటలను అభివృద్ధిచేయు విషయమున ప్రభుత్వకర్తవ్యము

శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారి సూచనలు

శ్రీయుత బెజవాడ రామచంద్రారెడ్డి గారు నెల్లూరుజిల్లా బుచ్చిరెడ్డిపాలెమునుంచి యిట్లు వ్రాయుచున్నారు:—

దేశములో ధాన్యము పంట యెక్కువ జేయవలెనని కేంద్రప్రభుత్వమువారు పట్టుదలతో పనిజేయ సంకల్పించుట ప్రశంసనీయమే. కాని కేంద్రప్రభుత్వము గాని, రాష్ట్రీయ ప్రభుత్వముగాని యిందుకు తగినట్లు ఆచరణీయమగు సూచన లేమియు జేసినట్లు నాకు గాన్పించదు. ఈ రాష్ట్రములో నీవిషయమున శ్రద్ధవహించినట్లులేదు. లేకున్న యేదోఒకవిధానమును తయారుచేసి ప్రకటించియుండవలసినది. ఈ రాష్ట్రములో మాగాణిసాగురోజులు దగ్గరకు వచ్చినవి. ఏదోఒక కార్యవిధానమును ఆలస్యముజేసి ఆచరణలో పెట్టవలెనన్న యీసంవత్సరమున కది ప్రయోజనముండదు. నేను కొన్ని సూచనలను జేయుచున్నాను.

ప్రభుత్వమునకు కొన్ని సూచనలు

1. అన్నిపనులు శాస్త్రప్రకారము జరుగవలెననే రెడ్‌టేపు పద్ధతి తగ్గించవలెను.

2 వ్యవసాయశాఖ యీ విధానమున ఆచరణలో పెట్టుటకు ఆర్థికం వగైరా తనవసతులనిచ్చి యెక్కువ స్వాతంత్ర్యము నీయవలెను.

ప్రాంతీయసభలు

3. వెంటనే ప్రతిజిల్లాలోగాని, లేక ఒక పంటల కూడలిచోటగాని సభలను జరిపి అందరును యిందు కేయేసౌకర్యములు గలవో తెలుసుకొని వాటి నుపయోగించుకొనుటకు దగ్గ మార్గము నాలోచించుట కేర్పాటుచేయవలెను. ఈ సమావేశమునకు రెవిన్యూ, పి. డబ్లియు. డి. వ్యవసాయ శాఖోద్యోగులను, కొందరు రైతులను, వర్తకులను పిలిచిన జాలును. వారు త్వరగా యిష్టాగోష్ఠిగా ఆన్నివిషయములను చర్చింపగలరు.

బంజరు భూములు

4. వెంటనే బంజరు భూమి నంతను సాగుజేయుట సాధ్యము కాదు గా బట్టి వ్యవసాయానికి సాగుసలాయికి అయినభూములేవో త్వరగా పరిశీలించి అభూములను వ్యవసాయము జేయగలవారికి పంచవలెను. వాటిని లీడవారికిచ్చేయెడల వారికి విత్తనాలనిచ్చి ద్రవ్యసహాయము జేయవలెను. వారు వాలాకాలముపాటు సాగుజేసుకోవచ్చునని గూడా ఆకర్షకంగా ఉండేటట్లు చేయవలెను. అయిదేండ్లు మాత్రం చాలదు.

వ్యవసాయశాఖవారు చేయవలసిన పని

5 వ్యవసాయ శాఖోద్యోగుల తనిఖీ క్రింద మంచిరకం నీటి వసతు లున్నచోట్ల నారుమళ్ళకు పోయించి డెల్టాక్రింద ఉండనట్టి డెల్టాకానని ఉన్నట్టిన్ని రైతులు గూడా సకాలంలో మంచిపంట పండించే యేర్పాటు చేయవలెను. ఇందు వ్యవసాయ శాఖ డెమాన్‌స్ట్రేటర్లు తమ ఉద్యోగ ప్రదేశంలో ఊర్లు జరిగే టంతవరకు యితర పనులను ఆపి యీపనుల జూడవలెనని వుత్తరువుచేయవలెను. జిల్లా వ్యవసాయశాఖోద్యోగి రెవిన్యూ, పి. డబ్లియు. డి. శాఖలవారి సహాయముతో విరివిగా నారుమళ్లు పోయించుటకు తగ్గ స్థలములను నిర్ణయించవలెను.

6. రైతులు యీసంవత్సరంగాని ముందు సంవత్సరాలలోగాని పంట యెక్కువ పండించాల్చిన అవసరం తీరేవరకు గవర్నమెంటు పోరంబోకులనుగూడా సాగు చేసేటట్లయితే పెనాల్టీలు విధించరాదు.

ఇరిగేషను స్కీములు

7. ఏవైనా చిన్న ఇరిగేషను స్కీములకు డబ్బు లేని కారణం చేత ఆపివుంచినయెడల యీ సంవత్సరం పంట లాభంచేసే పనులుగాగాని, రక్షణ కార్యములుగా గాని పూర్తిచేయవలెను. రైతులు పూర్తిగాగాని కొద్దిగాగాని స్వంతి పర్యుమీద ఆ చిన్నస్కీములను పూర్తిజేయ కొప్పుకొన్నయెడల వాటిని ముందు పూర్తి కీయవలెను. ఇందువల్ల కార్మికులకు స్త్రీ పురుషులకు పనిదొరకును. లూటింగు భయము గూడ తొలగిపోవును.

ధాన్యానికి కనీసపు ధర

8. ఇపుడు నిలువఉన్న ధాన్యమునకుగాని ముందుపండించేదానికిగాని కనీసపు ధర నిర్ణయం లేదా గారంటీకావలెను.

రవాణా సౌకర్యాలు

9. రవాణాసౌకర్యములు యెక్కువగా వలెను. రైల్వే అధికారులు యిష్టమువచ్చినట్లు చేయునట్లువదిలేయరాదు. ప్రతి జిల్లా కలెక్టరు ఈవిషయంలో వెంటనే జోక్యంకలుగజేసుకొని రైల్వే అధికారులు ఆలస్యం లేకుండా పనిచేసేటట్లు చూడవలెను. ఒక వుదాహరణ చెప్పెదను. ఇప్పుడు నెల్లూరు జిల్లాలో పాతవడ్లు, కొత్తవడ్లు యెంతో సరకునిల్వ వున్నది. అయినను కోయంబత్తూరు, సేలం, చిత్తూరుజిల్లాలు అడ్డర్లు పంపినా సరుసరవాణా కాకున్నది.

ఆ జిల్లాలలో మద్రాసునుంచి యిత్తర పట్నాలనుంచి పోయినవారు చేరటంచేత సరుకు అవసరం యెక్కువైనది. కాని, వాగన్లసప్లయి దాని యిష్టప్రకారం జరుగుతున్నది. నమ్మకంగా జరగటంలేదు. రైల్వే అధికారుల విచిత్రచర్యల నిచట వివరించవక్కరలేదు. రైతులు ఉన్నపరుకు ఖర్చైనగాని యెక్కువ పండించనొల్లరు.

రైల్వేవాగను సప్లయి లేకపోవటంతో నష్టధరలు రోజుకు రోజు మారుతున్నది. మిలిటరీ సప్లయిపేరుతో రైల్వేవారు రైతులను వర్తకులను ఆపియుంచవచ్చు. కాని వారికి అందువల్ల చాలానష్టం కలుగుతున్నది.

10. మిలిటరీ సప్లయిశాఖకు గావలసిన ఆహారద్రవ్యములను స్థానికోద్యోగుల ద్వారాగాని, లేదా సహకారశాఖోద్యోగుల క్రింద పనిచేయు సహకారసంస్థల ద్వారాగాని కొన్నయెడల రైతులవద్ద అమ్మకమున కున్న సరుకు ఖర్చుకాగలదు. నాకు ప్రస్తుతము తోచిన యీసూచనల గొన్నింటిని దెల్పితిని అవసరమైనపుడు వాటినిగురించి వివరముగా చర్చింపగలను.

వరిపంటను వృద్ధిచేయవలసిన అవసరము

వ్యవసాయమునకు సంబంధించిన వివిధశాఖలు కలసి పనిచేయవలెను

డాక్టరు పట్టాభిగారి సూచన

(స్వకీయవిలేఖరి)

బందరు, ఏప్రిలు 20:—

ఇచట 17 వ తేదిని జరిగినసభలో డా॥ పట్టాభిగారు రుపన్యసించుచు ఆహారద్రవ్యముల ఉత్పత్తి యెక్కువజేయుటను గురించి యిటులజెప్పిరి:—

"మనదేశమునకు కావలసిన 265 లక్షల టన్నుల బియ్యమునకుగాను బర్మానుంచి దిగుమతిఅయ్యే 14 లక్షల టన్నులు తగ్గెననియు, గతవత్సరం పంటలో 9 లక్షల టన్నులు తగ్గిపోయెననియు గౌ॥ యస్. ఆర్. సర్కారుగారు చెప్పిరి. ఈ 23 లక్షల టన్నులను భర్తీ చేయవలెను ఒకటన్నులబియ్యం అంటే 12, 13 బస్తాలు. అందుచేత మనం 23×12=276 లక్షల బస్తాల బియ్యమును లేదా 500 లక్షల బస్తాల ధాన్యమును పండించవలెను. అందు 50 లక్షల యెకరముల భూమి కొత్తగా సాగుకావలెను. ఇందు మద్రాసు ప్రభుత్వ మేమిచేయుచున్నది? ఈ రాష్ట్రములో వ్యవసాయమునకు లాయకీయైన బంజరులను పర్యే చేయించి వాటిని సాగుచేయించుటకు దగ్గ సూచనలను తయారుజేసిరా? క్రొత్తసాగుకు దగ్గ విత్తనాలకూటు ఆలోచించిరా? సహకారశాఖలద్వారా వ్యవసాయమునకు ధనసహాయము జేయు నుపాయముల విచారించిరా? పి. డబ్లియు. డి. వారు ఆయకట్టు భూములకు సరిపోయే లెక్కలను కాలవలలోతు, గట్లయెత్తు, కాలవకు పక్కనీరు, గొట్టముల వలయము మున్నగు విషయముల నాలోచించెదరు. యుద్ధరోజులలో ఉత్పత్తి యెక్కువచేయవలెనంటే యివన్నీ వదిలేయవలెను. ఇప్పుడు వచ్చిన అవసరం ముందు శాస్త్రచర్చలన్నీ వదిలేసి జులై 1 లోగా పని జరుగవలెను. ఈలోగా అధికారులు రెవిన్యూ, పి. డబ్లియు. డి., కోఆపరేటివు, అగ్రికల్చరల్ శాఖలుకలసి పనిచేసేయేర్పాటు చేయవలెను. మద్రాసు ప్రభుత్వమువారు యీ నాలుగు శాఖలను, యీ ఉద్యమంలో అభిరుచిగల ఆర్డర్ల అనధికారులను గలపి ఒక సమావేశము జరిపినమంచిది. ఆహారసమస్యము ఖ్యమైనది. తిండిమాటలేకుంటే యుద్ధాలే ఉండవు. యుద్ధానన్నీ తిండికే. మద్రాసు రాష్ట్రము పరిధాన్యం పంట నెక్కువజేయుటకు యిపుడున్న విస్తీర్ణమునకు మరి 25 లక్షల యెకరములను జులై 1 నాటికి చేర్చిన జాలును. ఇక ఉన్నది రెండు నెలల 10 రోజులే." (స్వ. వి)

మరణించిన మనిషి బ్రతికివచ్చుట

—(11)—

20 సంవత్సరముల అనంతరం స్వగ్రామం చేరుకొనెను

యోగుల మహిమవల్ల పునర్జీవము

మాచర్లనుండి విచిత్రవార్త

(స్వకీయవిలేఖరి)

గురజాల, ఏప్రిలు 19:—

ఇచటికి 15 మైళ్లదూరములో నున్న మాచర్ల గ్రామనివాసియగు మేడం వాగిరెడ్డి అను వతడు 20 సంవత్సరముల క్రిందట చలిజ్వరమువలన బాధపడి చనిపోయెను. అంతవాతనిని శ్మశానములో పూడ్చిపెట్టిరి. బంధువులందరు చనిపోయినాడని విచారించిరి. ఎవరో యోగులతనిని లేవదీసి పలిగందరుకుకు జేర్చినారట. అతడు సజీవుడాయెను. రామసోది, చెట్టుక్రియలు, మంత్రములు, యంత్రములు మొదలగు నవి నేర్చుకొని వైరాగియై తత్సంబంధమైన వృత్తితోనే తిరుగుచు కుదరు పెండ్లికూడ చేసికొనెను. ఆ భార్యకర్తలకు ముగ్గురుబిడ్డలు పుట్టిరి. ఇపుడతడు తిరిగి స్వగ్రామమైన మాచర్లకు వచ్చినాడు. చిన్నతనమున ఇతనికి ప్రమాదవశమున కలిగిన గుర్తులను బట్టి వారి సోదరుడు మేడం పాపిరెడ్డి తదితర బంధుజాలము ఇతడు పూర్వము చనిపోయిన పైంచబడిన వాగిరెడ్డియే నని దృఢముగా చెప్పుచున్నారు.

ఇంటి మాదిగవాడిని చాకలివానిని తన ఇంటివారిని గుర్తించినాడు సోదరుడు అక్కచెల్లెండ్రుతదితరబంధువర్గము అంతా ఈ గుర్తులను బట్టి అతని వ్యక్తిత్వమును గట్టిగా నమ్ముచున్నారు. పరిసర గ్రామములనుండి ప్రజలు తండోపతండములుగా వచ్చి చూచిపోవుచున్నారు.

తాడేపల్లిగూడెం తాలూకా సభలు

పెదనిండ్రకొలనులో జరుగును

పెదనిండ్రకొలను, ఏప్రిల్ 16:—

24-4-42న మధ్యాహ్నము పెదనిండ్రకొలనులో పశ్చిమగోదావరిజిల్లా గ్రంథాలయ మహాసభయును, తాడేపల్లిగూడెంతాలూకా ఆంధ్రమహాసభయును, తాడేపల్లిగూడెంతాలూకా గ్రంథాలయ మహాసభయును, పెదనిండ్రకొలనులోని ఆంధ్రసేవాసమితి (నిర్మాణ కార్యక్రమ కేంద్రము) వార్షికసభయును జరుగును. దేశభక్త కొండ వేంకటప్పయ్యపంతులుగారు పైసభలకు అధ్యక్షతవహించెదరు. (ఇ. వి.)

నెల్లూరులో మోటారుకారుపై రాళ్లురువ్వుట

నెల్లూరు, ఏప్రిలు 19:—

నెల్లూరు పోలీసుస్టేషనునుండి హిందూ మహాసభ మోటారుకారులో శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారు వచ్చుచుండగ శిఖరపురవారివీధిన కొందరు మహమ్మదీయులు రాళ్లతోకొట్టిరి. ఆరాళ్లు కారుకు తగిలినవి. రాఘవయ్యగారికి దెబ్బతగలలేదు. వారు వెంటనే స్టేషనుకుపోయి రిపోర్టుచేసిరి. పోలీసువారు విచారించుచున్నారు. (స్వ. వి.)

కలకత్తా మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

కలకత్తా, ఏప్రిల్ 21:—

నేటిదినం కలకత్తా స్టాకు ఎక్స్‌ఛేంజి మార్కెటునందు వర్తకము బాగుగ జరిగినది. ధరలు స్థిరముగనుండెను.

వేరుసెనగలు

చెన్నపురి, ఏప్రిల్ 22:—

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)

మెషీన్‌పప్పు ఆఫీసురకం

కీరు పెనగనూనె (ఇంగ్లీషుకాండి 500, పౌనులు గలది 1-కి) వెల చెక్కురకం

ఎక్స్‌పెల్లర్ 70-0-0

టెంకాయనూనె 38 పౌనులుగల

డబ్బా 1-కి 9-4-0 9-8-0

ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు సర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వ రకం స్టాకులేదు

చక్కెర ధరలు

బ్యారీ	38-2-9	
కాన్పూరు	35-0-9	37-0-9
ఉయ్యూరు	స్టాకులేదు	
పాపర్లకోట	,,	

శరణార్థులకు ప్రథమచికిత్స

స్ట్రైచరుల కొరకు విజ్ఞప్తి

టంగుటూరి ప్రకాశంపంతులుగారి ప్రకటన

మదరాసు, ఏప్రిలు 21:—

టంగుటూరి ప్రకాశం పంతులుగారిలాగు ఒక ప్రకటన చేశారు.

ఈనెల 19 వ తేదీ ఆదివారంనాడు మదరాసు మేయరు యేర్పరచిన సభ ముగిసిన తరువాత సెంట్రలుస్టేషనులో ప్రయాణీకులకు మదరాసు పీసుబ్రిగేడువారు చేస్తున్న సహాయమును పరిశీలించుటకు నేను నూన్నూ సామి వెంకటాచలం శ్రేష్టి గారు నూన్నూ సెంట్రలుస్టేషనుకు వెళ్లాము. ఆవాళ సాయంకాలం 6½ గంటలకు పూరీ పాసెంజరు సెంట్రలుస్టేషనుకు వచ్చింది. దానిలో బర్మా ప్రవాసులు చాలామంది వచ్చారు. వారిలో 6 మందికి దారిలో జబ్బుచేసింది. వారిలో ఒకనికి వలంటీరులు నీళ్ళను సోడాను నోటి వగ్గిర పెట్టినాకూడా అతడు మింగలేక పోయాడు. పీసుబ్రిగేడు వలంటీరులున్నూ, ముస్లిములీగు వలంటీరులున్నూ కలిసి యీ రోగిని జనరలు హాస్పిటలుకు తీసుకొని వెళ్లాలనంటే అప్పుడక్కడ అంబ్యులెన్సు కారులేదు. వారొక స్ట్రైచరుమీద అతనిని పరుండబెట్టారు. ఆ ప్లాటుఫారము మీద నుంచి ఒకవైపున 17-18 యేళ్లు వయసుగల ఒక యువకుడు ప్రాణాపాయస్థితిలో వున్నాడు; గనక యీ స్ట్రైచరుమీద ముందుగా అతనిని జనరలు హాస్పిటలుకు తీసుకొనివెళ్లాలి అని వకరు వచ్చి చెప్పారు. అక్కడ వక్క స్ట్రైచరు మాత్రమే వుంది. అవి రైల్వేకంపెనీవారిది. మొదటిరోగిని ప్లాటుఫారముమీద పడుకోబెట్టి ఆ యువకునికోసం ఆ స్ట్రైచరును తీసుకొనివెళ్లారు. అతనిని దానిమీద జనరలు హాస్పిటలుకు తీసుకొనివెళ్లారు. మళ్లీ ఆ స్ట్రైచరును తీసుకొనివచ్చి రెండవరోగినికూడా తీసుకొనివెళ్లారు. తక్కిన 5 మంది రోగులనుకూడా యీలాగే ఆ వక్క స్ట్రైచరుమీద సరసగా తీసుకొని వెళ్లారు.

ఈనెల 10 తేదీ నుంచి పీసుబ్రిగేడువారు సెంట్రలు స్టేషనులో ప్రవాసులకు సహాయం చేస్తున్నారు. ఆనాడు వక రోగిని తీసుకొని వెళ్లవలసివచ్చింది. వక్క స్ట్రైచరుకూడా కోరకలేదు. వలంటీరులు జతలు జతలుగా పలబడి తమచేతులమీదనే రోగిని పడుకోబెట్టి జనరలు హాస్పిటలుకు తీసుకొనివెళ్లారు. సామి వెంకటాచలంగారి సలహా ప్రకారం పీసు బ్రిగేడు కెప్తాను గోనెసంచులతో స్ట్రైచరును తయారు చేశాడు. మేయరు నేస్టీసంఘము, ముస్లింలీగు వలంటీరు సంఘం, మదరాసు పీసుబ్రిగేడు యీ మూడు సంఘాలకు కలిసి కనీసం 25 స్ట్రైచరులనైనా మదరాసు గవర్నమెంటు సప్లయి చెయ్యవలెను. అంబులెన్సు కారులను సప్లయి ఎయిడుసెట్లను కూడా సమకూర్చవలెను. రెడ్‌క్రాసు డిపోవారు స్ట్రైచరులను సమ్ముకున్నారు. గాని వాటిఖరీదు చాలా హెచ్చుగావుంది. దొరతనంవారు వీటిని సప్లయి చెయ్యకపోయిన యెడల వీటిని కొనుటకు ప్రజలే ధనసహాయమును చేయవలెను. ఒక స్ట్రైచరు ఖరీదు 36 రూపాయలు.

బొంబాయి వస్తుధరలు

బొంబాయి, ఏప్రిల్ 21:—

బొంబాయి ప్రత్తిమార్కెటులో ముగింపువేళకు ధర లీ క్రిందివిధముగా ఉన్నవి:—

బ్రోచ్	(ఏప్రిల్-మే 1942)	145-0-0	
,,	జూలై-ఆగస్టు	165-8-0	
ఉప్రా	(మే-1942)	133-0-0	
,,	(జూలై)	Unquoted	
బెంగాల్	(మే-1942)	125-0-0	
,,	,, జూలై	132-0-0	
బ్రోచ్	ఏప్రిల్-మే అత్యధికధర	148 0-0	
,,	జూలై-ఆగస్టు ,,	168-0-0	
,,	ఏప్రిల్-మే ,,	145-0-0	
,,	అత్యల్పధర జూలై-ఆగస్టు	165-0-0	

నేటిదినము బొంబాయి వస్తు మార్కెటులో ప్రారంభమున ధరలు స్థిరముగనుండెను. పోనుపోను గిరాకి అధికమగుటచే ధరలు కొద్దిగ పెరిగెను.

కొలంబో రబ్బరు

కొలంబో, ఏప్రిల్ 21:—

నేడు రబ్బరువెల చాప 71 సెంట్లు.

క్రేప్ 72¼ ,,

నిన్నటి ముగింపువెలలు అవే.

సింహళపు పంటలు

కొబ్బెరమార్కెటు మూయబడెను.

కొబ్బెరనూనె (యఫ్. ఎం. బి. టన్ను 1-కి) కూ. 530/00 (నామకం) (అ. ప్రె.)

భారతనాయకుల కోరికలను బ్రిటను అంగీకరించినది

—(11)—

దేశరక్షణబాధ్యతవహింప నాయకులు సిద్ధముగనే నుండిరి

క్రిప్సురాయబారములు భగ్నమగుటగురించి పంజాబు ప్రధాని ప్రకటన

కాంబల్‌పూరు, ఏప్రిలు 20:—

క్రిప్సుగారు ఇండియానుంచి వెళ్లిపోయిన తరువాత క్రిప్సుగారిప్రయత్నం విఫలమగుటనుగురించి యిప్పటివరకు సర్ సికందరు హయాతుఖానుగారు యేమీ చెప్పివుండలేదు. పశ్చిమపంజాబుజిల్లాకు ముఖ్యపట్టణమైన కాంబలపూరులో నేడు జరిగినసభలో సర్ సికందరుగారు (పంజాబు ప్రధానమంత్రి) యీలాగు చెప్పారు:—

"భారతనాయకుల కోరికలన్నిటికి బ్రిటను దొరతనంవారంగీకరించారు. యుద్ధము ముగిసిన తరువాత ఇండియాలో నిజమైన స్వపరిపాలనం యేర్పడుతుంది. భారతప్రజలచేత నెన్నుకోబడిన ప్రతినిధులతో కూడిన సంఘంవారే ఇండియాకు తగిన రాజ్యాంగ విధానమును సిద్ధపరుస్తారు. రాష్ట్రాలకు స్వయం నిర్ణయాధికారం వుంటుంది.—అని బ్రిటను దొరతనంవారు క్రిప్సుగారిద్వారా భారత నాయకులకు తెలియజేశారు. ఈ సూచనలను కూడా భారత నాయకులు తిరస్కరించడం వల్ల ప్రస్తుతస్థితిలో దేశరక్షణ బాధ్యతను వహించడం భారతనాయకుల కిష్టం లేదని నే ననుకుంటున్నాను.

నెహ్రూప్రకటనలు

భారతీయులందరూకూడా జపానువారిని తీవ్రంగా ప్రతిఘటించవలెనని జవహర్లాలు గారు చాలాప్రకటనలను చేస్తున్నారు. ఇందుకు నేనుచాలా సంతోషిస్తున్నాను. ఈ విషయంలో భారత కాంగ్రెసు సంఘంవారు యేలాటి కార్యక్రమమును నిర్ణయిస్తారో తెలియదు.

పంజాబులో యోధజాతులవారందరూ కూడా యే మతములను కోరకుండా యిదివరకే సేనలలో చేరారు. యుద్ధం ముగిసిన వెంటనే ఇండియాలో సంపూర్ణ స్వపరిపాలనం తప్పకుండా యేర్పడుతుందని వీరందరు కూడా గట్టిగా నమ్ముతున్నారు. వీరు రణరంగాలలో చూపించనున్న ప్రతాపమే యిందుకుముఖ్యమైనగారంటీ.

ఇది భారతీయులయుద్ధం

ఇండియాను కాపాడుకోవలసిన బాధ్యత భారతీయులకుకూడా వుంది గనుక ఇది భారతీయుల యుద్ధమేగాని, కేవలం బ్రిటను అమెరికాదేశాలవారి యుద్ధంమాత్రమేకాదు శత్రువులు జయిస్తే మళ్లీ యెన్నటికీ ఇండియాకు స్వపరిపాలనం లభించదు. కనుక భారతీయులు స్వలాభముకోసమే ఇండియా రక్షణకు ముఖ్యంగా పూనుకోవలెను.

ఇస్లాంమతరక్షక యుద్ధం

ఇస్లాంమతరక్షకయుద్ధము (జిహాదు) అని ఇండియాలోని ముస్లిములందరూ కూడా భావించవలెను. పసిఫికు సముద్రంలో ఆగ్నేయంలో వున్న రాజ్యాలన్నీ ముస్లింరాజ్యాలే. వీటిలో ముస్లిముల జనసంఖ్యయే మిక్కిలి హెచ్చుగా వుంది ఈ దేశాలు జపానువారిస్వాధీనము కాగూడదు. తూర్పుమధ్యభాగంలోవున్న ముస్లిం దేశాలుకూడా జర్మనీ ఇటలీ దేశాలవశమయిపోతాయి.

ఈ యుద్ధంలో శత్రువులను ప్రతిఘటించుట కిష్టపడనివారందరూకూడా దేశద్రోహులే. వీరందరూ శత్రుపక్షంవారే.

కాంబలుపూరులో జాతీయ యుద్ధిముఖమునకు సర్దారు సర్ మహమదు నవాబుఖాను (కౌటు)గారు నాయకుడుగా వుంటారు. పంజాబులో అల్లరులు జరుగకుండ చేయుటకు పోలీసుశాఖవారు మిక్కిలి గొప్ప యేర్పాటులను యిదివరకే చేశారు. శాంతంగా జీవించగోరే పౌరుల నందరిని అధికారులు విధిగా కాపాడుతారు. (అ. ప్రె.)

మదరాసు గవర్నరు యుద్ధనిధి

మదరాసు గవర్నరు యుద్ధనిధి ఏప్రిలు 20 నాటికి 2,01,68,196-7-3 రూ॥ అయినది ఇందు 20 తేదీ మాత్రము 1,02,415-10-0 రూ॥ వసూలయ్యెను. ఒక్క పశ్చిమ గోదావరినుంచే 50,180-10-0 రూ॥ వచ్చెను. గుంటూరు నుంచి 32,943-0-3 రూ॥ వచ్చెను. ప్రథమస్థానం తూర్పుగోదావరిది, 3 వ స్థానం పశ్చిమ గోదావరిది.

20 ఏప్రిలు నాటికి ఖర్చులు పోను 8,94,646-6-10 రూ॥ నిలవ యున్నవి.

మదరాసు రేడియో

(23-4-1942)

మదరాసు స్టేషను

(వి. యు. యం. 211 మరియు 41-27 మీటర్లు) ఉదయం. 7-0 గం. శ్రీ సేతురామయ్య (ఫిడేలు) 7-30 గం. తెలుగులో వార్తలు. 7-40 గం. తమిళమున వార్తలు 7-50 గం. సంగీతం. లేదా వర్తమాన విషయాల ప్రసంగం. 8-0 ఆంగ్లమునవార్తలు. 8-10 గం. ఫిలింపాటల రికార్డులు. 8-30 గం. ముగింపు.

2 వ ప్రసారం. మధ్యాహ్నం: 1-0 గం. శ్రీ సి. వి. కృష్ణమూర్తిఅయ్యరు (గాత్రం) 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. ఎస్. వంజులం (గాత్రం) 2-0 గం. తమిళమున వార్తలు. 2-5 గం. తెలుగువార్తలు. 2.40 గం. గ్రామఫోను రికార్డులు. 3-0 గం. ముగింపు.

(211 మీటర్లు) సాయంకాలం: 4-0 గం. ఎస్. వంజులం(గాత్రం) 4-30 గం. యూరోపియను సంగీతపు రికార్డులు. 5-0 గం. శ్రీ వి. సేతురామయ్య (ఫిడేలు) 5.45 గం. క్రొత్త విషయాలు. 6-0 గం. ఆంగ్లమున వార్తలు. 6-10 గం.బదులుదాడి. 6-15 గం. శ్రీ ఎం. వి. మంగళమూర్తి (గాత్రం) 6-25 గం. వాణిజ్య వార్తలు. 6-30 గం. తెలుగులో వార్తలు. 6-45 గం. తమిళమున వార్తలు. 7-0 గం. గ్రామఫోను రికార్డులు. 7-5 గం. విలియం షేక్సుపియర్ జన్మదిన సంస్మరణ. 7-20 గం. జంత్రసమ్మేళనం. 7-30 గం. ప్రపంచవార్తలసమీక్ష. 7-45 గం. తిరుచినాపల్లిలో వలె. 9-0 గం. ఆహారము గూర్చి ప్రసంగం. 9-15 గం. స్థానికవార్తలు, పకటనలు. 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 9-45 గం. యుద్ధవార్తలవిమర్శ (బి. బి. సి. ప్రసారం) 9-55 గం. బి. బి. సి. ప్రసార శ్రవణం. 10-0 గం. యూరోపియను సంగీతం. 10-30 గం. ముగింపు.

(41.27 మీటర్లు.) సాయం: 4-0 గం నుండి 5-45 గం. వరకు 211 మీటర్లలో వలె. 5-45 గం. విరామం.

(60-98 మీటర్లు.) 6-0 గం. నుండి 6-15 గం. వరకు 211 మీటర్లలో వలె. 6-15 గం. మళయాళంలో వార్తలు. 6-25 గం. నుండి 6-45 గం.వరకు 211 మీటర్లలోవలె. 6-45 గం. గ్రామీయులకై ప్రసారం(తెలుగు) 7-5 గం. నుండి 9-30 గం. వరకు 211 మీటర్లలో వలె. 9-30 గం శ్రీ ఎం. వి. మంగళమూర్తి (గాత్రం) 10-0 గం. గ్రామఫోను రికార్డులు. 10-30 గం. ముగింపు.

* * *

తిరుచినాపల్లి స్టేషను

1-వ ప్రసారం. (896 మీటర్లు) ఉదయం. 7-30 గం. సంగీతం. 7-40 గం. తమిళమున వార్తలు. 7-50 గం. గ్రామఫోను రికార్డులు. 8-0 గం. ఆంగ్లమున వార్తలు 8 10 గం. ఫిలింపాటల రికార్డులు. 8-30 గం. శ్రీ కె. ఎల్. రంగదాస్ (మురళి) 9-0 గం. ముగింపు.

2-వ ప్రసారం. మధ్యాహ్నం: 1-0 గం. ఫిలింపాటల రికార్డులు. 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. శ్రీ కె. ఎల్. రంగదాస (మురళి) 2-0 గం. తమిళమున వార్తలు. 2-5 గం. వేసంగిపాఠశాల. 2-30 గం. ముగింపు.

3-వ ప్రసారం. సాయంకాలం: 5-0 గం. శ్రీ రుక్మిణి సౌందరరాజన్ (గాత్రం) 5-45 గం. సంగీతపాఠం. 6-0 గం. ఆంగ్లమునవార్తలు. 6-15 గం. గ్రామీయులకై ప్రసారం. 6-45 గం. తమిళమున వార్తలు. 7-0 గం. రుక్మిణి సౌందరరాజన్ (గాత్రం) 7-15 గం. వార్తాసమీక్ష. 7-30 గం. ప్రకటనలు, రికార్డులు. 7-45 గం. శ్రీ ముదిగొండ వెంకట్రామయ్యరు (గాత్రం) 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 9-45 గం. యుద్ధవార్తల విమర్శ. 9-55 గం. బి. బి. సి. ప్రసార శ్రవణం. 10-0 గం. ముగింపు.

బొంబాయి మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, ఏప్రిల్ 21:—

గవర్నమెంటు సెక్యూరిటీలు

2½% 1948/52 93/-, 3% 1949-52 95-1-0 3% 1951/54 94/0, 3% 1963-65 88-9-0 3½% పట్టీ ప్రభుత్వ పత్రములు 88/5, 3½% ఋణము 1947/50 97/13, 4% 1943 101/12 4% ఋణపత్రం 1960-70 103/-, 4½% 1955-60 107/8, 5% 1945-55 105/2, 3% 1946 97-14-0.

మిల్లుల వాటాలు

అహమ్మదాబాదు అడ్వాన్సు 298/12, బొంబాయి కలంకారి 1000/0, సెంట్రల్ ఇండియా 303/-, సెంచరీ 346/-, కొలాబా 137/8, గోకాక్ 237/-, ఇండియన్ లీచింగ్ 137/8, కోహినూర్ 392, ఫోనిక్సు 325, సోలాపూరు 5000/-, సింప్లెక్సు 141/, స్వదేశ 398/0, విష్ణుమిల్లు కూడి 1550/-,

మిశ్రమములు

అల్‌కాక్ 400/-, బిలాపూర్ షుగర్ 220/- బొంబాయి, బర్మా 192/8 బొంబాయి బర్మా (కొత్తది) 60/- బొంబాయి స్టీం 325, బొంబాయి టెలిఫోన్ బొంబాయిట్రామ్ 126/-, బొంబాయి బర్మా పెట్రోల్ 1-2-0, సింధియా స్టీం 17/8, కిరాడ్ పూరు 29-0-0, ఆంధ్రవల్లి 1447/8 టాటా పవర్ 1310/-, టాటా హైడ్రో 149/8, టాటా స్టీల్ (డిఫర్డు) 1195/, టాటా (ఆర్డినరి) 229/0, ప్రీమియర్ కన్‌స్ట్రక్షన్ 105/-, ఇండియన్ బిరక్ అండ్ స్టీల్ 22/2, బర్మా కార్పొరేషన్ 1-10-0 ఇండియన్ కాపర్ 1-8-6 ఎలెక్ట్రిక్ ఆర్మేరు 13/2, బొంబాయిసుబర్బను 173/12

సిమెంటు

అసోసియేటెడ్ సిమెంటు కంపెని 155/8 న్యూ ఇండియా ఇష్షరెన్సు 39-0-0 టాటా స్టీల్ 1-వ ఋణము 180/0

,, 2-వ ఋణము 113/-

బ్యాంకులు

సెంట్రల్ బ్యాంకి 39/4, ఇంపీరియల్ పూర్తిగాచెల్లించినది 1407/8 సగముచెల్లించినది 336/4, బ్యాంకు ఆఫ్ ఇండియా 130-0, రిజర్వు బ్యాంకు 94/-.

లండను మార్కెట్టు

(యూ. స్వి. కేబిల్)

లండను, ఏప్రిల్ 21:—

నేటి దినము వీచినుండి వచ్చిన వార్తల ననుసరించి లండను మార్కెటులో ధరలు కొద్దిగ తగ్గినవి. ప్రభుత్వపు సెక్యూరిటీలు పారిశ్రామిక కంపెనీల షేరుల ధరలు తగ్గినవి.

విదేశధరలు

(రూటరు ప్రత్యేకసర్వీస్)

లండను వెండి బంగారు

	లండను, ఏప్రిల్ 21:— కడపటి ధర	నేటిధర
లండి హాజరు	23-1/2	23-1/2
వాయిదా	23-1/2	23-1/2
స్పాట్ బంగారు పౌ.	8-8-0	8-8-0

లండను స్టాక్ మారకము

	లండను, ఏప్రిల్ 21:— కడపటిధర	నేటిధర
కాపాయిత్రములు	3½% పౌ 64/-	64/-
కాన్‌సోల్సు	2½% 83-3/8	83 1/4
వ్యర్థములోను	3½ 106-3/4	106-3/4
యుద్ధపత్రములు	3½ 106-17/32	106-3/8
డొమినియంలోన్	4% 114-7/16	114-3/8
రైల్వేషేరులు	4% 113-3/4	113-7/8
కార్పొరేషన్ బ్యాంకు	బి. ఎ.& సి. 5-9/16	5-9/

ఆంధ్రదేశ వార్తలు

లింగాల

ఏప్రిలు 17:—స్థానిక గ్రామరైతుసంఘము సభ్యులు కడపజిల్లా రైతుయాత్ర సందర్భమున నేడు సమావేశమై రాబోవు సంవత్సరమునకు కె. పెదనాగిరెడ్డిగారిని అధ్యక్షులుగను, వెంకటరెడ్డిగారిని కార్యదర్శిగను ఎన్నుకొనిరి. (ఒ. వి.)

రెడ్డివల్లె

ఏప్రిలు 16:—ఈ గ్రామ రైతుసంఘమువారు కడపజిల్లా రైతుయాత్ర సందర్భమున నేడు సమావేశమై రాబోవు సంవత్సరమునకు శ్రీ మోల్కల మునిరెడ్డిగారిని అధ్యక్షులుగనును, తోండూరు సుబ్బారెడ్డిగారిని కార్యదర్శిగను ఎన్నుకొనిరి. (ఒ. వి)

కొవ్వూరు

ఏప్రిల్ 18:—క్రీ. శే. సాగి- వెంకట నరసింహము పంతులు గారి పేరుమీద 17-4-42 తేది సాయంత్రము త్యాగి సంఘము స్థాపింపబడినది. దీనికి అధ్యక్షులు శ్రీ మ స్తాను సాహెబు గారు సాగి వెంకట నరసింహము పంతులుగారి ప్రియ శిష్యులు. ఈ సంఘమునకు కార్యదర్శి పోడూరి రామచంద్రరావుగారు— (ఒ.వి)

అనంతపురం

ఏప్రిల్ 20:—మద్రాసునుండి ఇచ్చటికి మార్చిన డైరక్టరు ఆఫ్ పబ్లికు ఇన్స్ట్రక్షను మెదలగు ఆఫీసులు రేపటినుండి ఇచట తెరవబడును. ఆయా ఆఫీసులకు చెందిన సిబ్బంది సుమారు రెండునూర్లమంది ఇప్పటికి ఇచటికి వచ్చినారు. వారికి కావలసిన వసతులను స్థానిక ఉద్యోగులు శ్రద్ధతో సమకూర్చుచున్నారు.

మద్రాసు గవర్నరు యుద్ధనిధికి సంబంధించి ఈ జిల్లాలో అధికారులు ఏర్పరచియుండిన మూడవలాటరీ ఈనెల 18 వ తేదీ ఆఫీసులో ఎత్తిరి. సుమారు 800 బహుమానములు నిర్ణయింపబడెను. (స్వ. వి.)

నంద్యాల

ఏప్రిల్ 16:— ఇచటి కాటన్ మార్కెటింగ్ కమిటి ఎన్నికలకు నామినేషనులు దాఖలుచేసియుండిన శ్రీయుత బొల్లెద్దుల నరసింహులు, అబ్బాస్ మియ్యాగార్లలో శ్రీయుత అబ్బాస్ మియ్యాగారు తమ అభ్యర్థిత్వమును ఉపసంహరించుకొనుటచే, శ్రీయుత బొల్లెద్దుల నరసింహులుగారు పోటీలేకుండా ఎన్నుకొనబడిరి.

వేసంగి పెలవులకుగాను యిచటి జిల్లా మునసబుకోర్టు మంగళవారంనుండి మూయబడెను. మేనెల 26 వ తేదీని తిరిగి తెరువబడును.

ఈ సబ్‌డివిజనుకు ఆఫీసరుగా నుండి శ్రీ ఐ, వి. శేషగిరిరావు నాయుడుగారు కూర్కాపురం డివిజనుకు బదిలీచేయబడి, నరసాపురంనుండి శ్రీ యస్. సుబ్రహ్మణ్యం ఐ. సి. యస్. గారు యిచట సబ్‌కలెక్టరుగా నియమించబడిరి. (స్వ. వి.)

గిద్దలూరు పంచాయతీ బోర్డు అధ్యక్షుని ఎన్నిక

గిద్దలూరు, ఏప్రిలు 18:—

నూతనముగ ఎన్నుకొనబడిన గిద్దలూరు పంచాయతీ బోర్డు సభ్యుల ప్రత్యేకసమావేశము, నిన్నటి దినము బోర్డుకార్యాలయమునందు, జిల్లా పంచాయతీ ఆఫీసరు శ్రీయుత సి. వి. సుబ్బయ్య బి. ఏ. బి. యల్. గారి అధ్యక్షతను జరిగినది. తాలూకా విద్యా సలహా సంఘ అధ్యక్షులునైన శ్రీయుత దప్పిలి రంగారెడ్డిగారు, బోర్డు అధ్యక్షులుగా అధిక సంఖ్యాకులచే ఎన్నుకొనబడిరి. నిన్నటి దినము శ్రీ రెడ్డిగారు చార్జీ తీసికొనిరి.

గత ఒకటిన్నర సంవత్సరము క్రితము ఈ బోర్డు సక్రమముగా పనిచేయలేదను నెపముచే, రద్దు గావింపబడి, తిరుగ గత మాసమందు పునరుద్ధరింపబడి, నూతనముగా ఎన్నికలు జరిగినవి. (స్వ. వి.)

గుణపురంతాలూకా కాంగ్రెసు సంఘం

శ్రీకాకుళం, ఏప్రిలు 20:—

గుణపురంతాలూకా ఆంధ్ర కాంగ్రెసు సంఘసభ్యులు శ్రీ కొప్పుశెట్టి రామమూర్తి నాయుడుగారిఅధ్యక్షతను సమావేశమై యీ దినపువారిని కార్యనిర్వాహకవర్గమున కెన్నుకొనిరి. అధ్యక్షులు:— కొప్పుశెట్టి రామమూర్తినాయుడుగారు. ప్రధాన కార్యదర్శి:- లాడి చినతమిటయ్యగారు సహాయ కార్యదర్శి:— బొచ్చ సూర్యనారాయణ. కార్యనిర్వాహకవర్గసభ్యులు:— మబ్బు పురుషోత్తం నాయుడు, లక్కోజు సత్యం, మురుమళ్ల సింహాద్రిరావు, మాటూరు లక్ష్మణమూర్తి, పెద్దిన రామమూర్తి, మోనంగి తిరుపతి, పచ్చిమిరప జగన్నాయకులుగార్లు.

(స్వ. వి.)

గుంటూరుకు ప్రభుత్వకార్యాలయాల మార్పు

నగరంలో జనసమ్మర్దం అధికముగ వున్నది

ఆంధ్రదేశ నగరాలలలో బ్లాకౌటు అమలు

(మా విలేఖరులవద్దనుండి)

గుంటూరు, ఏప్రిల్ 19:—

యుద్ధపరిస్థితులవల్ల ప్రజలు మద్రాసు, విశాఖపట్టణము, కాకినాడ, బెజవాడ, బందరులనుండి ప్రతిదినము వైలునిండుగా జనము గుంటూరుకు వచ్చుచున్నారు. సుమారు 10,000 పైగా జనము గుంటూరుకు వచ్చియున్నారని తెలియుచున్నది. ఆంధ్రవిశ్వవిద్యాలయము, మద్రాసు ప్రజా ఆరోగ్య శాఖ, ఆఫీసులకూడ యిచ్చటనే ప్రస్తుతము స్థాపింపబడినవి. ఉద్యోగస్థులకు, సుమాస్తాలకు, యిండ్లు దొరకుట చాల కష్టముగా నున్నది. యిండ్ల అద్దెలు యెక్కువ చేయబడినవి.

ప్రస్తుతము ఆంధ్రవిశ్వవిద్యాలయపు ఆఫీసు గవర్నమెంటు ట్రేయినింగు స్కూలునందు నుంచబడినది.

భీమవరమునకు వలస

భీమవరము, ఏప్రిల్ 20:—

ఇటీవల అనగా కాకినాడ, విశాఖపట్టణముల హార్బరులపై విమానదాడి జరిగిన తరువాత, ఆ 2 గ్రామములనుండియు, రాజమహేంద్రవరమునుండియూ, భారీ చేయుచున్న వారలనేకులు భీమవరంలోనూ, చుట్టుప్రక్కల గ్రామములలోనూ, నివాసమేర్పరుచుకొనుటకై, వచ్చుచున్నారు.

రేపల్లెలో పౌరరక్షణ సంఘము

రేపల్లె, ఏప్రిల్ 19:—

శ్రీ కె. వి. సుబ్రహ్మణ్య శాస్త్రిగారి అధ్యక్షతను జరిగిన సభలో పౌరరక్షణ సంఘం ఏర్పరుపబడినది.

ఈ సంఘమునకు అధ్యక్షులుగా శ్రీ డాక్టరు వేలమూరు రామకృష్ణారావుగారు, ఉపాధ్యక్షులుగా అగష్టురుగారు, కార్యదర్శిగా గొల్లపూడి విజయరామయ్యగారు, కోశాధికారిగా గోగినేని గోపాలరావు చౌదరి బి. ఎ. బి. ఎల్. గారు వాలంటీయర్ ఆర్గనైజరుగా మన్నేపల్లి శ్రీరాములుగారు ఏకగ్రీవముగా నెన్నుకోబడిరి.

పూర్తి బ్లాకౌటు

ఈ పటమునలో పూర్తిగా బ్లాకౌటు అమలులో పెట్టినారు.

పొన్నూరులో బ్లాకౌటు

నిడుబ్రోలు, ఏప్రిలు 20:—

పొన్నూరు, నిడుబ్రోలులలో బ్లాకౌటు పద్ధతి అమలుపరచబడెను. దుకాణములమీద పెట్టులైట్లకు కాగితములు అంటించవలయునియు ఇండ్లలోని వెలుతురు బయటకు కనపడకుండా చేయవలయుననియు, వుత్సవములకు పెద్ద చిన్న గ్యాసులైట్లు ఉపయోగింపరూడదనియు యిందుకు భిన్నముగా నడిచిన వారు శిక్షార్హులగుదురని ప్రజలకు తెలియునట్లు తండోరా వేయబడినది.

చీరాలలో పూర్తి బ్లాకౌట్

చీరాల, ఏప్రియల్ 20:—

చీరాల పేరాలలో ఈనెల 15 వ తేదీ నుండి రాత్రివేళలయందు బ్లాకౌట్ నిబంధనలు పూర్తిగా అమలుపరచుచున్నందున చీకటిపడకపూర్వమే గ్రామములోని దుకాణములన్నియు మూసివేయబడుచున్నవి. వీధులలో జనసంచలనము చాలా తక్కువగా నున్నది.

భీమవరంలో బ్లాకౌటు

భీమవరం, ఏప్రిలు 19:—

భీమవరంలో దీపాల నిర్బంధము అమలు బరచబడెను. నేటికి మూడుదినములనుండి పంచాయతీబోర్డువారి దీపములుకూడ వెలిగించకుండునటుల ఉత్తరువు లీయబడెను. సాయంకాలము ఆరుగంటలు దాటిన పిదప ఏ దీపములుకూడ, బయటకు కన్పించకూడదనే విషయము హెచ్చరించి నిర్బంధించుటకై భీమవరం డిప్యూటి కలెక్టరుగారు బజారు దుకాణములలో వెలుగుచున్న దీపములు, బయటికి కన్పించకుండ చూడవలసినదిగా గట్టిగా హెచ్చరించిరి.

శ్రీకాకుళంలో శాంతిసేన గస్తీ

శ్రీకాకుళం, ఏప్రిలు 19:—

ఈమధ్యను యీపట్నమున యేర్పడ్డ కాంగ్రెస్ శాంతిసేన వాడ్డువార్డునకు వేరువేరు చేచిలుగా యేర్పడి పూర్తి బ్లాకవుటుగా యున్నందున వీధివీధి గస్తీ తిరుగుచున్నారు.

ప్రజారక్షణ సంఘములు

వారు నిర్వర్తింపవలసిన విధులు

ఆచార్య రంగాగారి ప్రకటన

(స్వకీయవిలేఖరి)

నిడుబ్రోలు, ఏప్రిలు 19:—

ఆచార్యరంగా యం. యల్. ఏ. గారు ప్రజారక్షణ సంఘముల స్థాపనగురించి యీ విధముగా ప్రకటించుచున్నారు. ఆయా గ్రామాదులలో ప్రజారక్షణ సంఘాలు స్థాపించుకొనేదానికి యిప్పటికే చాలా ఆలస్యమైనది. ఆ సంఘాలు అన్నిరకాల వృత్తులు జాతులు కులాలవారితో నిండివుండాలి ఆ గ్రామానికి కావలసిన ధాన్యమును నిలవవుంచుట వ్యవసాయకూలీలకు ధాన్యరూపేణ కూలియిప్పించుట, తినుబండారపు వస్తువులను చౌకగ అమ్మించేదానికి దుకాణములను యేర్పాటుచేయుట వస్త్రులు నిరుద్యోగాలను నిర్మూలించుట, లాభాలను అరికట్టి దోపిడీలు జరుగకుండా చూచి అన్నివర్గముల ప్రజలకు మధ్య సామరస్యము పెంపొందింపచేయుట ఈ సంఘాల పనియై యున్నది.

రాష్ట్రికాంగ్రెసు కిసాను మొదలయిన యితరసంఘాలు వృద్ధిపొందుటకు అన్నివిధాల ఈ సంఘాలు సహాయపడాలని హెచ్చరించుచున్నాను. రాష్ట్రజిల్లా సంఘాలు కూడ మేర్పడాలి. ప్రజాసంఘాలు అన్ని పూర్వపూర్వకముగ కలిసి వారి శక్తిసామర్థ్యాలన్ని వుపయోగించి మనప్రజలను రక్షించుటకు అన్నిరకాల నిరంకుశత్వాన్ని ఎదుర్కొనవలెను.

రాష్ట్ర రైతుసంఘం కృషి

యీక్లిష్టపరిస్థితులలో గ్రామస్థులస్వయం పోషకముగాను ఆ గ్రామపెత్తనందార్లపరియైన సలహాల ప్రకారం నడుచుకొనేదానికి ప్రజారక్షణ కమిటీలు స్థాపించుటకొరకు ఆంధ్రరాష్ట్ర రైతుసంఘంవారు వక వుపసంఘాన్ని నియమించారు. అక్షమిటీకి శ్రీ నాగినేని వెంకటసుబ్బయ్యగారిని కార్యదర్శిగా నియమించిరి ఫాశిస్టు శక్తులతో పోరాడేదానికి పంచమదళ చర్యలను అరికట్టడానికి ఆంతరంగిక, సాంఘిక అల్లకల్లోలములనుండి ప్రజలను రక్షించేదానికి మనగ్రామములలో స్వపరిపాలనచేసేదానికి ఆంధ్రరాష్ట్ర ప్రజారక్షణ సంఘాలభేధ జరిపేదానికి కార్యదర్శిగారు ప్రయత్నించుచున్నారు.

నెల్లూరుజిల్లా రష్యా చైనా మిత్రమండలి మహాసభ

నెల్లూరు, ఏప్రిలు 17:—

నెల్లూరుజిల్లా 'సోవియట్ రష్యా, చైనా, మిత్రమండలి' మహాసభ నెల్లూరనందు 26-4-42 (ఆదివారము) నాడు పురమందిరమున జరుగును.

అధ్యక్షులు:— శ్రీ న్యాపతి నారాయణమూర్తి (ఆంధ్రప్రభ ఎడిటర్).

ప్రారంభకులు:— శ్రీ బెజవాడ గోపాలరెడ్డి (మాజీ మంత్రి).

శ్రీమతి మిల్లీ పోలింగర్, మిస్ పార్వతి సుమారమంగళం, శ్రీమతి డి. వి. లక్ష్మీ మారు డాక్టర్ అచ్చమాంబగార్లు ఆహ్వానింపబడినారు. (ఒ. వి.)

రాయవరంలో శాంతిసైనికులకు ప్రథమ చికిత్స తరపీదు

ఆలమూరు, ఏప్రిలు 19:—

రామచంద్రపురం తాలూకా రాయవరం గ్రామములో జిల్లా కాంగ్రెసు సంఘము తరపున శాంతిసైనికులను చేర్చుకొనుటకు, వారికి ప్రథమ చికిత్స తరిపీజు నొసగుటకు కేంద్రస్థానము డి. 18-4-42 తేదీనఏర్పాటు చేయబడినది. ఆనాడు సాయంకాలము 5 లకు బహిరంగసభ జరుపబడినది. శ్రీ బాలాంతరపు కృష్ణారావుగారు అధ్యక్షత వహించిరి. 30 మంది శాంతిసైనికులు తరిపీదు పొందుటకు దరఖాస్తులను యిచ్చిరి.

రాజంపేట తాలూకాలో బ్లాకౌటు

కడప, ఏప్రిలు 17:—

కడపజిల్లా మేజస్ట్రీటుగారైన శ్రీ. యస్. రంగనాథన్ ఐ. సి. యస్. గారు ఈ నెల 16 తేది నుండి, రాజంపేట తాలూకాలో సముద్రతీరమునకు 50 మైళ్ళలోనుండు గ్రామములలో దీపములు వెలిగించు విషయమై నిర్బంధములు అమలులోనికి వచ్చునని ఇండియా డిఫెన్సు రూల్సు క్రింద ఒక ప్రకటన గావించి యున్నారు. ఈ ప్రకటన ఆగ్రామప్రజలను విమానదాడినుండి రక్షించుట కని తెలియజేయబడెను.

ఆహారపంటలను పండించుట అవసరము

అనంతపురం జిల్లా రైతులకు జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఉద్బోధ

జిల్లా వ్యవసాయసంఘసమావేశం

(స్వకీయవిలేఖరి)

అనంతపురం, ఏప్రిల్ 20:—

ఈదినం ఉదయం అనంతపురంజిల్లా వ్యవసాయసంఘ సమావేశము కలెక్టరు కచేరిలో జిల్లాకలెక్టరు శ్రీ ఎం. ఎస్. శివరామన్. ఐ. సి. యస్. గారి అధ్యక్షతను జరిగెను.

రైతులకు ఉద్బోధ

యుద్ధము హిందూదేశమునకూడా ఆవరించుచున్నది. యీ సమయమున మందు సుండు ఆయుధములు ఎంత ప్రాముఖ్యమో ఆహారవస్తువులుకూడా దేశమునకు అంతయు వసరమనియు, సైన్యమునకును ప్రజలకును కావలసిన ఆహారవస్తువులకు ఇతరదేశములను నమ్ముకొనవీలులేదు గనుక రైతులు ఎక్కువగా వాటిని పండించవలసినదని జిల్లా అగ్రికల్చరు ఆఫీసరు శ్రీ పి. సుబ్బణాచార్యులుగారు సూచించిరి. వేలకొలది ఎకరములు వేరుశనగపైరు చేయుటగాని గడ్డిరకపు పార్టు స్టేపిలు ప్రత్తిని పెంచుటగాని లాభకారిగాదు. కొన్ని వ్యాపార వస్తూత్పత్తిని సాధ్యమైనంత తగ్గించి ఆహారవస్తువుల విషయమై శ్రద్ధచూపవలసినదనియు నవీనపద్ధతుల ననుసరించి పైరుపెట్టినచో పంటలు చాల ఎక్కువగా పండింపవీలుననియు రైతులకు బోధించిరి.

వ్యవసాయ సంఘోద్దేశములు

వ్యవసాయ సంఘపు వుద్దేశములనుగురించి జిల్లా కలెక్టరుగారు మాట్లాడుచు, ఆహారవస్తూత్పత్తికి ప్రోత్సాహ మిచ్చుట, వ్యవసాయ పౌకర్యముల అభివృద్ధి పుష్టియగువి త్తనములు పంచి ఎటువు సప్లయిచేయుట, ఉత్పత్తియైన పంటకునకు సరియగు గిరాకీకల్పించుట, రైతులకు విరామకాలములందు ఇతర పనులు కల్పించుట ఈ సంఘోద్దేశములుగా తెలియపరచిరి.

తాలూకా తాలూకాకును రైతుసంఘము నేర్పరచి ఒకొక తాలూకానుండి ఇద్దరిద్దరంతున జిల్లాసంఘప్రతినిధులుగా తీసుకొనవలసను, ఈ సంఘమును జిల్లా మ్యూజియం సంఘముతో ఐక్యమొనర్చుటకు కార్యనిర్వాహకవర్గమువారికి అనుమతి నిచ్చుచు తీర్మానములు చేయబడెను.

భూదహనపద్ధతి

పంటలవిషయమై అమలుపరచకూడదు

డా॥ పట్టాభిప్రకటన

మచిలీపట్టణం, ఏప్రిలు 19:—

భూదహన పద్ధతినిగురించి డా॥ పట్టాభి సీతారామయ్యగారిలాగు చెప్పారు.

"ఒక దేశంలో ముఖ్యమైన ఫాక్టరీలు మొదలైనవి శత్రువశం కాకుండా చేయుటకు ఆ దేశంవారే వాటిని నాశనంచేసేపద్ధతి భూదహనపద్ధతి (స్కార్చిడుఎర్త్) అనబడును. ఇది అవసరమైతే జవహర్‌లాలు గారన్నారు. ఈబాటి కొన్ని అంశములను గురించి భారతకాంగ్రెసు కార్యసంఘ సభ్యులలో కూడా చాలా అభిప్రాయభేదాలున్నాయి. మనకు స్వపరిపాలనము వచ్చేవరకు మన దేశీయులు పీటినిగురించి ఆలోచించ నవసరములేదు గనుక కార్యసంఘంవారు భూదహనపద్ధతినిగురించి యెటువంటి నిర్ణయమును చేసివుండలేదు. ఇండియాలో బ్రిటనుదేశీయులు ప్రభుత్వాధికారులుగా వున్నంతకాలము వారీపద్ధతి నవలంబించుటకు భారతీయు లంగీకరించజాలరు. తమదేశంలోని ముఖ్యమైన పరిశ్రమలు మొదలైనవాటిని శత్రువులు వుపయోగించుకొనుటకు యే దేశమువారు కూడా అంగీకరించరు.

పంటలను తగులబెట్టగూడదు

పొలములలో పెరుగుతూవున్న పైరులను కూడా తగులబెట్టవలెనని మనదేశములో కొంతమంది యనకులు ప్రచారం చేస్తున్నారు. ఇది చాలా అన్యాయం. పంటలు మన దేశీయులకే వుపయోగపడవలెను గనక వాటిని కాపాడవలెనేగాని యెంతమాత్రము తగులబెట్టగూడదు పరిశ్రమల నన్నిటికి భీమా చేయించేయడల అవసరం కలిగితే వాటిని నాశనం చెయ్యడమును గురించి ఆలోచించవచ్చును. పంటలకు భీమా పద్ధతి పనికిరాదు. భీమా కంపెనీలవారు ధనము నిస్తాలేగాని పంటల నియ్యజాలరు." (యు. ప్రె.)

'కుమ్రి' వ్యవసాయవిధానం

ఆడవులలో కొంతభాగమును వ్యవసాయమునకు వ్రత్యేకించుట

కర్నూలు జిల్లా కలెక్టరుకు ఝామునివారణసంఘ కార్యదర్శి సూచనలు

(స్వకీయవిలేఖరి)

నంద్యాల, ఏప్రిల్ 18:—

ఆహారపదార్థముల నెక్కువగా వుత్పత్తి జేయుటకై "కుమ్రి" వ్యవసాయ పద్ధతిని ప్రోత్సహించవలసినదిగా కోరుచు కర్నూలు జిల్లా ఝామునివారణసంఘ కార్యదర్శియగు శ్రీయుత నివర్తి వెంకటసుబ్బయ్యగారు నిన్నటిరోజున జిల్లాకలెక్టరు శ్రీ టి. యస్. రాజమయ్యగారిని యిచట సందర్శించి ఈ విషయమై సాంతముగా చర్చించిరి.

దేశమందు ఆహారపదార్థముల వుత్పత్తిని ఎక్కువ జేయుటకై ప్రభుత్వమువారు ప్రస్తుతమున ప్రోత్సహించుచుండిరనియు, ప్రస్తుతి క్లిష్టపరిస్థితులందు ఎక్కువ భూభాగమున ఆహారపదార్థముల వుత్పత్తికి ప్రత్యేకింపవలసిన అవసరమెంతేని గలదనియు, గత యీ సంవత్సరమున వర్షాభావముచే పంటలు పండని యీ కర్నూలు జిల్లాయందు ఆహారపదార్థములకొరకుఱువు ఏర్పడి యుండుటచే, వాటిని ఎక్కువగా పండించవలసిన అవసరమేర్పడి యుండుచున్నదనియు, యీ జిల్లాయందు నీల్లమలలు "ఎఱ్ఱమలలు" మున్నగు అడవిప్రదేశములు ఎక్కువగా గలిగి నిర్జితరీధానమున ఆహారపదార్థములు ఎక్కువగా వుత్పత్తిజేయుటకు అనుకూలముగా వున్నదనియు తన్మూలమున అడవుల పెంపకమునకు ఎట్టి ఆటంకము నేర్పడదనియు, గాని ఆ విషయమున యింతకుపూర్వపు పద్ధతినిగాక ఎక్కువగా ఫారెస్టుడిపార్టుమెంటువారి సహకారము కావలసియుండునని యు శ్రీయుత వెంకటసుబ్బయ్యగారు దెలియపర్చిరి. కొన్ని వేల ఎకరముల అడవిప్రదేశము ఈ జిల్లాయందు వ్యవసాయమునకు దగియున్నదనియు "కుమ్రి" వ్యవసాయ విధానమునకు వుచితరీతిని నిబంధనలను సవరించి ప్రోత్సహించుచో రైతులు అందులకు గడెంగుదురనియు దెల్పిరి.

రోడ్డు పనులు

చాగలమర్రినుండి రుద్రవరమునకు రోడ్డు వేయదగుననియు, దుస్థితిచే యిబ్బందిపడుచున్న ఆప్రాంతపు కూలీజనమునకు ఆ రోడ్డు పని ప్రారంభించుచో వుద్యోగము చేకూరగలదనియు, ఆడవులనుండి సామానులు మున్నగునవి దెచ్చుటకును, వ్యాపారమునకును ఆ రోడ్డు మిక్కిలి వుపకరించునని యు దెల్పిరి ప్రస్తుతమున వేయుచున్న శిరువెళ్లమూర్లూరు రోడ్డును గోస్పాడువరకును పొడిగింపవలసినదిగా కోరిరి. తొగర్చేడు గ్రామమున అగ్నిప్రమాదముచే నష్టపడినవారలకు కిష్కిన్ధామనరీ ఫండునుండి వుచిత మొత్తములు మంజూరుజేయవలసినదిగా కలెక్టరుగారిని కోరిరి. తక్కావి ఋణములకై బంధుకొను దరఖాస్తుల విషయమును విచారించి వుచిత మొత్తముల మంజూరు చేయుటకు ప్రత్యేకసిబ్బంది నేర్పాటు జేయవలసిన దనియు, రోడ్డుపనులందు పని జేయుచున్న కార్మికుల యొక్క యిబ్బందులను వివరించి వాటి నివారణకు బూనవలసినదనియు శ్రీ వెంకటసుబ్బయ్యగారు దెలియపర్చిరి.

కలెక్టరుగారి ప్రత్యుత్తరము

అంతయును సావధానముగా నాలకించి కలెక్టరుగారు సమాధాన మొసంగుచు "కుమ్రి" వ్యవసాయ విధానమును ప్రోత్సహించు విషయమున జేయబడిన సూచనలను జిల్లా ఫారెస్టు ఆఫీసరుగారితో సంప్రదించి సహాయపడ ప్రయత్నింతుమనియు, ఋతుత్యాలపాడు చెరువు పని ప్రారంభింపబడి ఆ ప్రాంతపు ప్రజలకు పని కల్పింపబడియున్నదనియు, ఆ ప్రాంతమున యితర పనులేర్పరచ నవసరము గన్పించుటలేదనియు చాగలమర్రి రుద్రవరం రోడ్డువేయు విషయమును విచారణగావించి ఆలోచింతుమనియు దెల్పిరి. రోడ్డుపనులందుండు కూలీలు ఇబ్బందులనుగూర్చి దెలియపర్చుచు పరిస్థితులన్నియు సక్రమముగా యమింటున్నవని జిల్లాబోర్డు యింజనీయరుగారు రిపోర్టును బంపియుండిరనియు ఆ కూలీలకెల్లరకును వుచితకూలి లభించుచున్నదనియు అవసరమగు పరికరములన్నియును వారికి సరఫరా జేయబడియుండునని యు యింకను ఎట్టి ప్రత్యేక యిబ్బందులుగాని యుండుచో వాటిని తమకు దెలియపర్చ నవసరమనియు, వాటిని విచారించి, వాటిని బాపప్రయత్నింతుమనియు సమాధాన మొసంగిరి.

అగ్నిప్రమాదమునకు గురియైన తొగర్చేడు గ్రామీయులకు విచారించి వుచిత సహాయ మొసంగబడునని దెలియపర్చబడెను.

రూ. 50,000/-ల విలువగల ఆభరణములు ఇచ్చివేయబడుచున్నవి.



ప్రపంచములో 8 వ చిత్రమును అద్భుత పరిశోధనయునగు మా "లండన్ న్యూగోల్డు" న కెట్టి ఉపోద్ఘాతము అక్కరలేదు. అది ఇండియాలో అంతటను పేర్వడసినది. ఎన్నటికి మాయకుండనుండు కెమికల్ బంగారము యిదొక్కటే. దానినుండి నాజూకైన ఆభరణములు చేయవీలగును. అది ప్రజలచేతను, పత్రికలచేతను యేకగ్రీవముగ పొగడ్తల బడసినది. మా యీ "లండన్ న్యూగోల్డు"ను ఇంకనూ వ్యాపింపజేయుటకు 6 తులముల లండన్ న్యూగోల్డు, 2 జతల ఫాన్సీగాజులు, 2 జతలచెవిపోగులు, 2 చేతిఉంగరములుగల ఒక శాంపిలు పెట్టెను, యీ తగ్గింపు తీసివేయుకమునుపే వ్రాసుకొనువారికి పంపుదుము.

ఉచితము:—బొమ్మల క్యాటలాగు పూర్తి వివరములతో ఉచితముగా పంపబడును.

LONDON COMMERCIAL CO., (L. 3-2/85)
Post Box No. 165, (A. P. M.) LAHORE, (INDIA).

త్రాగి ఆనందింపుడు
టోష్ టీ
ఇండియాలో శ్రేష్ఠమైన టీ
ఎ. టోష్ అండ్ సన్సు,
కలకత్తా అండ్ రంగూన్.

నాసలహా అనుసరించి

ఎల్లప్పుడు ఒకసీసా
సిరోలిన్
"రోచ్"ను
మీవద్దనుంచు కొనుడు
వెంటకొనిపోవుట సులభము
దగ్గు, పడిసెము, తదితర శ్వాసకోశ బాధలకు ఇదొక్కటే గుణమునిచ్చు చున్నది

తూర్పుగోదావరిలో వరిపంట

3 లక్షల ఎకరములలో ఉత్పత్తిని అధికముచేయుటకు స్కీము

వ్యవసాయశాఖవారి ప్రయత్నములు

సామర్లకోట, ఏప్రిల్ 19:—

సామర్లకోట వ్యవసాయ పరిశోధన కేంద్రపు కార్యదర్శి ఇట్లు వ్రాయుచున్నారు:—

తూర్పుగోదావరిజిల్లాలో వరిపంట ఉత్పత్తిని అధికముచేయుటకై ప్రత్యేకముగ ఒక స్కీము తయారుచేయబడినది. ఈ స్కీము 3 లక్షల ఎకరముల వ్యవసాయ భూములయందు అమలునందుచుచుండును. ఈ విషయమున ప్రచారము సలుపుటకు 50 మంది వ్యవసాయ మేస్త్రీలను ఇచ్చట శిక్షణ గరుపబడుచున్నది. ఇందులకుగాను జిల్లా వ్యవసాయశాఖాధికారి శ్రీ యస్. సీతారామ పాత్రుడుగారు ఇచ్చట కాంపు వేసియున్నారు. ఆ స్కీము నందు అమలు జరుపుటకు కావలసిన ఖర్చును అగ్రికల్చరలు రిసర్చి ఇంపీరియలు కౌన్సిలువారు మంజూరు చేసియున్నారు.

కూరగాయలు

గ్రామాలలో కూరగాయలను సమృద్ధిగ పండించుటకు విత్తనముల పొట్లములను రైతులకు పంచిపెట్టుటకు సామర్లకోట వ్యవసాయ పరిశోధన కేంద్రమున ఏర్పాటులు చేయబడుచున్నవి.

యుద్ధము-మనకర్తవ్యం

బందరులో పట్టాభిగారి ప్రసంగం

(స్వకీయ విలేఖరి)

బందరు, ఏప్రిల్ 18:—

డా॥ బి. పట్టాభి సీతారామయ్యపంతులుగారు నిన్న సాయంకాలము పురమందిర ఆవరణలో గొప్ప బహిరంగసభలో "యుద్ధము-మనకర్తవ్యము" అను విషయముపై గంభీరోపన్యాసము నిచ్చిరి. సుమారు రెండువేలజనము వచ్చిరి.

బ్రిటిషు ప్రభుత్వము క్రిప్సును యిండియాకు ఈ యుద్ధపరిస్థితులలో ఎందుకు పంపిరి యని ప్రశ్నించుమా, డాక్టరుగారు ఇట్లు చెప్పిరి.— హిందూదేశమును శత్రువునుండి రక్షించుటకు ఏమీ లేకయే, మనదేశమును మనమే రక్షించుకోవాలని చెప్పుచున్నారు. ఈ దేశము ప్రజలదేనని తలంచుటలేదు. ఎందుకనగా స్వతంత్రములేదు. రక్షణశాఖ ప్రజలవశముచేస్తేనే గాని ప్రయోజనము లేదని కాంగ్రెసు వాదించుటచే, రక్షణశాఖ ట్రాంబుఫరు ఒప్పుకొనకపోవడముచేత క్రిప్సు రాయబారం చెడిపోయినది.

ప్రజల కర్తవ్యము

పట్టణములవదలి వెళ్లుట విషయంలో డాక్టరుగారు ఇట్లు చెప్పిరి.—ధైర్యంలేని వాళ్లు వెళ్ళవచ్చును. శాంతిసైన్యమును కాంగ్రెసువారు ఏర్పాటు చేయుచున్నారు. ప్రజలు శాంతిసైన్యములోచేరి ప్రథమచికిత్స నేర్చుకొనవలెను. దేశస్వాతంత్ర్యము కావాలనే వళ్ళను, జపానువారిని దేశము ఆక్రమించుటకు ఆటంకపరచి శత్రుబారినుండి దేశమును రక్షించుకోవలసిన బాధ్యత మనమీదే యున్నదనిరి. దీపములు లేకుండ చీకటిలో మీటింగుజరిగినది.

మదరాసులో భీతితగ్గుట

అంగళ్లు హోటళ్లు తెరచు ఏర్పాటులు

మదరాసు, ఏప్రిలు 22: —

మదరాసునగరంలో గతవారంకన్న యీ వారం గత మూడురోజులనుండి ప్రజలభీతి తగ్గింది. ఊరువిడచిపోవుట తగ్గెను. అదివరకు మూసివేసిన కొన్నిహోటల్లు తెరిచే ఏర్పాటులు జరుగుచున్నవి గతవారం మాంటు రోడు కేంద్రస్థలమున హోటలే లేకుండెను. నిన్న ఒక పెద్దహోటలు తెరిగి భోజనశాల తెరచెను. ధరలమాత్రం పెరిగినవి. పాలు యింకా విరివిగ లభించుటలేదు. కోఆపరేటివు శాఖవా రెచ్చట విక్రయిస్తున్నారో ప్రజలకు బాగా తెలియదు. పోయి తెచ్చుకొనుట కష్టంగానుంది. ఇంటికి తెచ్చి పాలుపోసే ఆచారం మైలాపూరు ట్రిప్లికేనులందు పోయి చాల రోజులయింది. జార్జిటవునులో నివాసమున్నవారే చాలతక్కువ. పూర్తిగ ఖాళీ అయిందనే చెప్పరచ్చును. చిల్లరలభించుట యిదివరకంత దుర్లభంగా లేకున్నా కష్టంగానే యుంది.

సిపాయిల దౌర్జన్యం

మాంటురోడు మజ్జతురకహోటల్లో రెండు రోజులక్రిందట 20 మంది సిపాయిలు తినిపోయి డబ్బుయివ్వక యజమానిని యితరులను తిట్టినందున యజమాని అధికారులకు ఫిర్యాదుచేసి, మరునాడు హోటలు మూసివేసెను. "సైనికులు రాగూడదు"అని బోర్డు తగిలించి హోటలులోనికి సైనికులు పోరాదని మిలిటరీవారు ఉత్తరువు చేసిరట. అందుచే ఉన్న కాఫీహోటల్లులో యిపుడు క్రొత్తగ అటువంటి బోర్డులు తగిలించబడెను.

నిన్న కొత్వాలుసాబిడి మరల తెరువబడెను. అదివరకు మూయబడిన కొన్ని దుకాణములుగూడ అచ్చటచ్చట తెరువబడుచున్నవి.

ఆంధ్రమహాసభ

ఆంధ్రమహాసభవారి కాఫీహోటలు యీ భీతిసమయంలోకూడ మూయకుండా సాంబారుసాదం, తైరుసాదం, పొట్లాలు అమ్ముచున్నందున పలువురు ప్రీతిపూర్వకంగా వాటిని స్వీకరించి సభను ప్రశంసిస్తున్నారు

స్టోర్సుసామగ్రి రవానా సౌకర్యములు

భోజనశాలల స్థాపింప అడ్వాన్సు

మదరాసు, ఏప్రిల్ 22:—

మదరాసులో పప్పు ఉప్పు దుకాణములందు ఉప్పు కిరసనాయిలు దొరకక ప్రజలకు చాలా యిబ్బంది కలుగుచున్నదని, కలక్టరు మారిసుగారికి మేయరు చక్రయ్యశెట్టి, సామి వెంకటాచలంశెట్టిగార్లు నిన్న విన్నవించిరి. ఉప్పు చాలవరకు డిపోలలో నిలువయున్నదనియు, అది విక్రయశాలల వరకు వచ్చుటకు బండ్లు లేవనియు, బండ్లు ఏర్పాటు చేసి వివిధసహకారసంఘములకు వర్తకులకు అందజేయు ఏర్పాట్లుచేసితిమనియు కలక్టరుగారు తెలిపిరి.

కార్పొరేషనువారుగాని, మేయరుగారుగాని సంఘంవారుకాని ప్రజలకు వంటలుచేయుంచి పెట్టే సంస్థల నేర్పాటు చేయగలిగినచో ప్రభుత్వంవారు అడ్వాన్సుగ ద్రవ్యసహాయం చేయగల రని కలక్టరుగారు తెలిపిరి.

రక్షణార్థులలో రోగులు

మదరాసు, ఏప్రిల్ 22:—

బర్మాముండి వస్తున్న రక్షణార్థులలో కొందరు జబ్బువారుంటున్నారు. వారిని ఆస్పత్రికి తీసుకపోవుటకు స్ట్రెచరులు చాలవున్నవనియు, మేయరు సేఫ్ టీ కమిటీకి, మదరాసు ఫీల్డ్ బ్రిగేడువారికి లీగు వాలంటీరులకు స్ట్రెచరులు ఒసంగుట అవసరమని టి. ప్రకాశంగారు సూచిస్తున్నారు.

బర్మాముండి మనుమనితో కలసివచ్చిన వక 10 సం॥ వృద్ధ స్త్రీ నిన్నను జనరలు ఆస్పత్రిలో చనిపోయినది. ఆమె ఆదివారం ఆస్పత్రిలో చేర్చబడెను. మేయరు సంఘంవారు అంత్య క్రియలు ఏర్పాటుచేసిరి.

అణావంటిరేకుతో మోసము

మదరాసు, ఏప్రిలు 22:—

సెంట్రలు స్టేషనువద్ద ప్లాటుఫారము టిక్కెట్లు తీసే యంత్రములో అణావలె కత్తిరించిన రేకు బిళ్ళలను పడవేసి, టిక్కెటులు తీసి అమ్ముచున్న ఒకనిని పోలీసువారు నిన్న రాత్రి అరెస్టుచేసిరి. ఈ వారములో యీ రీతిగా మోసము జరుగుటవలన రూ 60 రాబడి తగ్గింది. వాని జేబులో టిక్కెటులు రేకు బిళ్ళలు దొరికినవి.

తంతివార్తల ఆలస్యం

టెలిగ్రాఫుశాఖవారి ప్రకటన

కలకత్తానుంచి న్యూఢిల్లీ, ఆగ్రా, బొంబాయి, యితర స్టేషనులకు టెలిగ్రాములు అడ్డంకు:వల్ల చాలా ఆలస్యముగా చేరుచున్నట్లు కలకత్తా టెలిగ్రాఫు ఫీఫు సూపరింటెండెంటు ప్రకటించుచున్నారు.

లాహోరు కలకత్తాలమధ్య టెలిగ్రాములు యథాప్రకారము నడుచుచున్నట్లు లాహోరు పోస్టుమాస్టరు జెనరలు తెలుపుచున్నారు.

కార్మికులకు అడ్వాన్సులు

(*)

మదరాసు కార్పొరేషను తీర్మానం

మదరాసు, ఏప్రిల్ 22:—

మదరాసు కార్పొరేషను సమావేశము నిన్నసాయంకాలం జరిగినపుడు కార్పొరేషను కార్మికులకు కుటుంబాలను పంపుటకు అడ్వాన్సులివ్వవలెనను తీర్మానమును ఆల్డర్టు జేసుదాసనుగారు ప్రతిపాదించిరి. ఇతరపనివారికి అడ్వాన్సులు యిచ్చినట్లే పల్లావరం క్వారులలోను పెరియమెట్టు మెటలు సర్కులలో పనిచేయుచున్నవారికి యివ్వవలెనని ప్రభుత్వంవారిని తీర్మానంకోరుచున్నది. ప్రభుత్వంవారు పారిపోయినందున ప్రజలను పారిపోవుచున్నారనియు, కార్మికులను యిట్టిసందర్భములలో ఆసంతృప్తి పరుచరాదనియు జేసుదాసనుగారు నిరసించిరి. మరికొందరు సభ్యులు మాట్లాడినపిమ్మట కమిషనరుగారు బదులు చెప్పుచు, కార్పొరేషను కార్యనిర్వాహులు కార్మికులయడల సానుభూతి లేకున్నారనుట సరికాదనియు, కౌన్సిలరులకు ఎంత సానుభూతి గలదో కార్యనిర్వాహకోద్యోగులకు అంత సానుభూతి గలదనియు, కార్మికులు కొందరికి, ఉద్యోగులకు అలవెన్సులు యిచ్చియున్నారనియు, ప్రభుత్వంవారు యివ్వవద్దన్నవారికి యిచ్చినచో తనచేతిది యిచ్చుకోవలసియుండుననియు చెప్పిరి. కలకత్తా కార్పొరేషనువారు అసలు అలవెన్సులే యివ్వలేదు. పరకు చవుకగ అమ్ముచున్నారనియు, మదరాసు అంతకన్న ఎక్కువ చేసిందనియు, కొందరు సభ్యులు కార్మికులయడ సానుభూతి యున్నట్లు నటింతురనియు, కార్పొరేషను అధికారులను బెదిరించునట్లు మాట్లాడుట భావ్యంకాదనియు, కార్పొరేషను కౌన్సిలు, కార్యనిర్వాహకులు కలసి పనిచేయవలనియు చెప్పిరి.

కమిషనరు ప్రకటనకు ఆక్షేపణ

మేయరుగారు కమిషనరు ఉపయోగించిన కొన్ని మాటలకు ఆక్షేపించి, సభ్యులు "నటించుచున్నారనియు, బెదరించుచున్నారనియు నుడువుట భావ్యం కాదనియు, కార్పొరేషను సభ్యులు కార్యనిర్వాహుల చర్యలను విమర్శించుటకు సాక్షుగలదనియు, వారు విమర్శించుట తప్పయితే అధికారం లేదనియు తెలిపిరి. కార్యనిర్వాహులును, కౌన్సిలు సభ్యులు ఒకరినొకరు బాగా అర్థంచేసుకొని సానుభూతితో ప్రవర్తించాలనియు తెలిపిరి. కార్పొరేషను ఉద్యోగులెవ్వరును మేయరుని మాదరాదు శాసింపబడిరని అనుకొంటున్నారు. అటువంటి నిషేధం ఉండరాదనిరి. కమిషనరుగారు అట్లా నిషేధించలేదనిరి.

కమిషనరు వేరొకసారి సంజాయిషీ చెప్పదలచగా టి. ఆర్. కోదండరామ మొదల్యారుగారు, కమిషనరు యింకోసారి ఉపన్యసించుటకు వీలులేదని ఆక్షేపణ దెలిపిరి మేయరు యింతటితో యీవిషయం ముగిస్తామని, కమిషనరుకి ఉపన్యసింప అవకాశమివ్వలేదు.

జేసుదాసనుగారి తీర్మానం ఓటునకు పెట్టగ ఆమోదించబడెను.

కుప్పనూర్పుపనివారికి చెరిఒకనికి నెలకు రూ6 విలువగల వస్తువులు విక్రయించి జీతాలలో పట్టుకొనునట్టి ఏర్పాటుచేయుటకు ట్రిప్లికేను కోఆపరేటివు స్టోర్సుకి రూ10000 అడ్వాన్సు యివ్వాలని జేసుదాసనుగారు ప్రతిపాదించిన వేరొకతీర్మానము అంగీకరించబడెను.

రిజిస్ట్రేషను కార్యాలయం మార్పు

మదరాసు సెకండులైను బీచిరోడులో నున్న రిజిస్ట్రేషనుశాఖ 4 కార్యాలయములు త్యాగరాయనగరం ఉస్మానురోడులో ఇండో కమర్షలుబ్యాంకు ప్రక్కనున్న "కామధేను" భవనమునకు 22 వ తేదీనుండి మార్చబడెను. ఈదిగువ ఆఫీసులు మారినవి. (1) మదరాసు చంగల్పటు రిజిస్ట్రారు, (2) జాయింటు స్టాకంకెనీల ఆడిస్టెంటు రిజిస్ట్రారు, (3) మదరాసు రిజిస్ట్రారు (చావుపుట్టుకలు) (4) వివాహముల రిజిస్ట్రారు (పార్సీ).

తంబుచెట్టివీధిలో మోటారు ప్రమాదము

మదరాసు, ఏప్రిలు 22:—

తంబుచెట్టివీధియందు ఒక కంపెనీ సామానులు చేతిబండికి ఎక్కించుచున్న పనివారిద్దరు మోటారు ప్రమాదమునకు గురియైరి. ఒక మిలిటరీ లారీ రాకూడని మార్గమున వచ్చి బండిని డీకొన్నందున దాని చెంతనున్న కూలివారు క్రిందపడి బరువుల పైబడి గాయపడిరి. వారు ఆస్పత్రిలో చేర్చబడిరి. మిలిటరీ లారీ డ్రైవరు నిలుపకుండా పోయెను.

జపాను యుద్ధమంత్రి వర్గంలో మార్పులు

(*)

జపాను సేనానులకు మిలిటరీ విచారణ

టోకియోపై బాంబుల ఫలితం

లాఏంజెల్సు, ఏప్రిలు 21: —

జపానుపై అమెరికను విమానములు నిన్న బాంబులు వేసెను. అందువల్ల జపాను సేనానులకు మిలిటరీ విచారణ జరుపబడును. అని జపానురేడియోలో చెప్పబడెను. జపాను యుద్ధమంత్రివర్గమువందు మరికొన్నిమార్పులు జరుగును.

రూజువెల్టు ప్రకటన

వాషింగటను, ఏప్రిల్ 21:—

టోకియోపై జరిగిన అమెరికను విమాన దాడినిగూర్చి జపానువారు చేసిన ప్రకటనలే వాకు ఆధారములు. ఆ వార్తలు నిజమో, అబద్ధమో నేను రూఢిపరచను. అని ప్రెసిడెంటు రూజువెల్టుగారు పత్రికాప్రతినిధులతో చెప్పిరి.

లిబియాలో గాలిదుమారములు

నిన్న కాపలావర్గములు తిరిగి ప్రారంభింపబడినవి

సైరినేషియాలో విమానయుద్ధములు

లండన్, ఏప్రిలు 21:—

లిబియాలో గాలిదుమారములు ప్రచండముగా వీచుచున్నవి. సైనికసంచలనమున్నట్లు లండనులో తెలియలేదు. ఇందు విషయమై మధ్యప్రాచ్యాధికారులు కెయిరోనుండి గావించిన ప్రకటన యిట్లున్నది:—

వాతావరణస్థితి బాగుపడుటచేత నిన్న సాధారణ కాపలావర్గములు కొనసాగింపబడెను.

ఇటలీ అధికారుల ప్రకటన

రోము, ఏప్రిల్ 21: —

ఎయిన్-ఎల్-గాజాలా ప్రాంతమున పోటుగావించిన బ్రిటిష్ కాపలాదళములకు టాంకుల సహాయముండెనని ఇటలీ అధికారులు ప్రకటించుచున్నారు.

సైరినేషియాలో విమానయుద్ధములు

కెయిరో, ఏప్రిలు 21:—

మధ్యప్రాచ్య విమానశాఖాధికారులు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు:—

సైరినేషియాలో విమానచర్యలు నిన్న భారీ ఎత్తుమీద జరిగెను. ఏప్రిల్ 20వ తేదీనున ఫైటర్ విమానములు ముందు ప్రాంతములలో (ఫ్రాన్టు ఏరియాలు) శత్రుసైనికస్థావరములమీదను, సప్లయి మోటార్లమీదను జయప్రదమగు ననేకదాడులు గావించెను రెండు మెషిన్‌గన్లు 109 నంబరు శత్రు విమానములు కూల్చబడెను. ఆదివారమురాత్రి మరల బెంగాజీ హార్బరుపై దాడి జరిగెను.

జపానుకు ఫ్రెంచినావలు

రాయబారములు జరుగుచున్నది

అమెరికాప్రభుత్వపు అధిక్షేపణ

వాషింగటను, ఏప్రిలు 21: —

కొన్ని ఫ్రెంచినావలను జపానుకు ఒప్పజెప్పుటకు విచీ ఏజెంటులు రాయబారములను జరుపుచున్నారని తెలియవచ్చుచున్నది.

వాషింగటను, ఏప్రిల్ 21:—

ఫ్రెంచి ఇండో-చైనాలోని ఫ్రెంచి వర్తకనావలను జెరకి 60శేలటన్నుల పరిమితి కరకు జపానువారికి ఒప్పజెప్పబడెనని లండనులోని స్వతంత్రఫ్రెంచిప్రభుత్వం తెలియజేసెను. ఈ విషయమై అధిక్షేపించుచు అమెరికాప్రభుత్వమువారు విచీప్రభుత్వానికాక లేఖను అందజేసిరి.

ఇండో-చైనాలోని ఫ్రెంచి హైకమీషనరుకున్నూ, జపాను అధికారులకున్నూ ఆవిషయమై సంప్రతింపులు జరుగుచున్నట్లుగా తెలిసినప్పుడే యీఅధిక్షేపణలేఖ అందజేయబడెను. జపానువారికి ఒప్పజెప్పబడెనా లేదా యనువిషయమై అమెరికా ప్రభుత్వమేమియు చెప్పలేదు.

రష్యాకు అమెరికా సప్లయిలు

"ఇప్పుడు యెక్కువ తృప్తికరంగా ఉన్నవి"

లిట్వినావు రూజ్వెల్టు చర్చలు

వాషింగటను, ఏప్రిలు 21:—

రష్యాప్రతినిధి లిట్వినావుగారు రూజ్వెల్టు అధ్యక్షుని జూచి మాట్లాడిన పిదప పత్రికాప్రతినిధులతో ముచ్చటించుచు అమెరికా సం. రా. ల నుంచి రష్యాకు పంపు సప్లయిలు అదివరకు కంటె యెక్కువ తృప్తికరముగ నుండెనని చెప్పిరి.

రూజ్వెల్టుగారితో మాట్లాడినపుడు సప్లయిలు, యుద్ధతంత్రముల గురించి చర్చించిరా అని అడుగగా, అన్నివిషయములను గురించియు స్థూలముగా చర్చించిరని లిట్వినావుగారు చెప్పిరి.

వేవెల్ సమీక్ష

(8 వ పేజి తరువాయి)

యీసు సుగతులను నివేదించియుంటి నను కొందును. మనకు చాలా గడ్డురోజులు ముందు ఉన్నవి. నాభారము అపారముగ నున్నది. భారతదేశమును ఎదుర్కొనవున్న ఉపద్రవమును మిత్రమండలిరాజ్యములు గుర్తెరింగినవి. యుద్ధరంగమున యుద్ధయత్నము లందును భారతదేశ ప్రాధాన్యమును వారుగమనించిరి. సాధ్యమైనంతవరకు భారతప్రజలకు సహాయమును పంపుటకు వారు సంకల్పించుకొనిరి. తుదివరకు అవిచ్ఛిన్నముగ పోరవారు దృఢసంకల్పము కలించి దీక్ష దాల్చిరని విన్నవించుచున్నాను. విజయము దరిజేర మరల అడ్డుశక్తియేదియులేదు. గాని నిరాశ అనవసర భయము విజయలక్ష్యమును జేరుటకు కాలవిలంబమును జేయునని తెలుపుచున్నాను.

నైరాశ్యమునకు తావులేదు

శత్రువు నెదుర్కొనుటకు నిరాశను జంపుటకు భారతప్రముఖనాయకులు గొందరు ఎలుగెత్తి ప్రజల హెచ్చరించుట శుభోదర్కము బ్రిటిషువారు, భారతీయులు, అధికారులు, అనధికారులు ప్రతికర్గమువారు, తరగతివారు అపాయమును ధైర్యముతో నెదుర్కొని, కార్మికుడైనచో తన యంత్రాగారమునందును, రైతు అయినచో తన గ్రామమునందును, ఇతరులు తమ నిత్యకృత్యములందు, విఘ్నములను కలతలేక, శాంతముగ నిర్వర్తించువంతకాలము మనము భయపడవలసిన అవసరము లేదు అందరూ, హృదయపూర్వకముగ క్లిష్టపరిస్థితినుండి బయటపడుటకు తమ తమ ధర్మముల నెరవేర్చినచో అంతవరకు నా భుజస్కంధముల వహించిన భారము దింపినవారయ్యెదరు.

* * *

బ్రిటిషు పత్రికల వ్యాఖ్యలు

లండను టైమ్సు

'జనరల్ వేవెల్స్ వార్నింగ్' అను శీర్షికను 'లండను టైమ్సుపత్రిక' ఆతని బ్రాడ్ కాస్టును గూర్చి వ్రాయుచున్నది. ఈ మధ్యను జరిగిన ఉదంతములను ప్రజకెరిగించి, అందునూలమున రానున్న ఉపద్రవమును గుర్తెరిగి, ధైర్యముతో వర్తింపుడని ప్రజలభయులను, శంకలను దీర్చుట వేవెల్ ప్రసంగ ఉద్దేశ్యమై యున్నది.

"పండిత నెహ్రూ, ఇతర భారత నాయకులు శత్రువు నెదుర్కవలెనని గావించిన ప్రసంగములను గూర్చి జనరల్ వేవెల్ తడవియుండెను. భారతీయులజనసంఖ్యతో పోల్చిచూచినపుడు వారికున్న ఆయుధద్రవ్యములు, రిక్తము అంతక లేకపోవచ్చును. కాని అది యంతయు సత్వరముగ దినదిన ప్రవర్ధమానమగుచున్నది. ప్రాచ్యదేశ సరఫరా సంఘము భారతదేశమునందు నెలకొల్పిన గాటాలుండి, భారతదేశమందలి ఆయుధ ద్రవ్యములు, యుద్ధసరంజామాయు, త్వరితగతిని పెంపొందింపబడుచున్నవి. ఆమెరికను యంత్రప్రవీణుల ఆగమనముతో అది మరింత త్వరితగతిని దాల్చగలదు. భారతదేశ శక్తినంతను శత్రువు నెదుర్చుటకు వినియోగించుటకుముందు అత్యంతశ్రద్ధ వహించి ఎన్నో ఆటంకముల తొలగించుటకు కాలహరణ మెంతమాత్రము తగదు. జపానుదాడి ఎంత సన్నిహితముగ నున్నదో, దాని నుప్పు ఎంత ప్రబలముగ నుండునో ప్రజలకు సుబోధకము చేయుటపై ఇదియంతయు ఆధారపడియుండును. భారతప్రతిష్టంభనసైనికులు చేరుటకు గాని, యుద్ధ యత్నములకుగాని అంతక ఆటంకము గాకపోవుట సత్యమే అగును. కాని, ఆధునికయుద్ధవిధానము ననుసరించి ప్రజలందరి సహకారము అవసరమై ఉన్నది. నెహ్రూ మొదలగు నాయకులు ప్రస్తుతస్థితిలో ప్రజల కర్తవ్యమును గట్టిగ తెలుపుచున్నారు అటుల వారు చేయుట హిట్లరుకు అతని అక్షరాజ్యమండలికి, జపానుకు, దెబ్బ అయి, భారతదేశమునకు రక్షయగును. నెహ్రూ మొదలగువారు ప్రజలకర్తవ్యము నెరిగించి భారతదేశమును స్వాతంత్ర్యలక్ష్యము దరిజేర్చెదనా రనుచున్నారు.

"డెయిలీ టెలిగ్రాఫ్"

మిత్రమండలి సంకల్పమును భారతదేశ రక్షణను భారతదేశమునకు రానున్న ఉపద్రవమునుగూర్చి సాకల్యముగ వేవెల్ చర్చించి ప్రజలకు సుబోధకమవర్చుటలు ప్రసంగించెను. స్వతంత్రరాజ్యములు కలసి భారత స్వాతంత్ర్యమును రక్షింప నిశ్చయించుకొనిన వని అతడు చెప్పెను. ఇతకన్న పరిస్థితులను తేట తెల్లముజేయు ప్రసంగ మింకొకటి యుండజాలదు.

భారత ప్రముఖనాయకులు గావించిన విన్నపములప్రసక్తి వేవెల్ తెచ్చియుండెను. వేవెలు భారతప్రజలు నాయకులు తనతో హృదయపూర్వకముగ కలసిపనిచేయవలెనని చెప్పినమాటలు ఆనాయకులు గనునింప గోరెదము. జపాను భారతదేశముపై దండెత్తునటకు సందియములేదు.

విచీ క్రొత్తప్రభుత్వం

లావాలు అధికారంపై జర్మనుల ధోరణి

అడ్మిరలు డార్లను ప్రకటన

బర్లిన్, ఏప్రిలు 21 —

ఫ్రాన్సులో లావాలు అధికారం వహించినందుకు జర్మనీపత్రికలు ఉల్లాసంగా ఉత్సాహంగా ఆ విషయమును ప్రకటించడంలేదు. లావాలు ఉపన్యాసమును జర్మను పత్రికలు ప్రకటించలేదు. ఫ్రాన్సుయొక్క సయినిక బలమును జర్మనీ కోరిన ప్రకారంగా చేయవలసిన పనులను చేస్తేనేకాని జర్మనీ సంతృప్తి జెందజాలదు. ఫ్రెంచివారి కాలనీలవిషయములో బ్రిటిషువారు జోక్యం కలుగజేకొనకుండా వివేకంగా ప్రవర్తించవలెను. లావాలుయొక్క అధికారస్వీకరణ ఆంగ్లేయులు కట్టి విజేకమును ప్రబోధించ గిలదని జర్మను ప్రముఖులను కొనుచున్నారు.

(యు. ప్రె)

లావాలు ప్యారిసు వెళ్లుట

ప్యారిసు, ఏప్రిల్ 21:—

లావాలు ప్యారిసుకువచ్చెను. బుధవారం ఉదయంవరకు ప్యారిసులోఉండి విచీకి తిరిగిపోవును.

బర్లిను, ఏప్రిల్ 21:—

అడ్మిరలు డార్లను ఫ్రాన్సుయొక్క మెట్టపటాలములకు విమానదళానికి నౌకాదళానికి సర్వసేనాధిపత్యము వహించెనుడార్లను ఇట్లు ప్రకటించెను:—

"గౌరవప్రదంగా ఫ్రాన్సుసురక్షించెదను ఫ్రెంచి సామ్రాజ్యమును రక్షించెదను. నుష్టులు పెట్టేటుగారి సర్వాధిపత్యముక్రింద అంతా భద్రంగానే యుంటుంది."

అమెరికాలో ఫ్రెంచిరాయబారి సలహాదారు రాజీనామా

వాషింగ్టను, ఏప్రిల్ 21:—

అమెరికాలో ఉండిన ఫ్రెంచి రాయబారియొక్క సలహాదారు లియాసు మార్చాలుగారు తమ పదవికి రాజీనామా యిచ్చిరి.

జర్మనీపై బ్రిటిష్ విమానదాడి

లండను, ఏప్రిలు 21:—

సోమవారంనాడు బ్రిటిషు బాంబు విమానాలు జర్మనీలోని ఆస్సుబర్గుమీద విమానదాడి జరిపినప్పుడు చాలా బ్రిటిషు విమానాలు పడగొట్టబడెను, అని విచీప్రభుత్వాధికారముక్రింద నున్న పైయాన్సు రేడియోలో ప్రకటింపబడెను. కాని యిది అసత్యం.

నిలిపివేసిన

జపాను క్రూయిజరు ముంపు

అమెరికా నౌకాదళ శాఖవారి ప్రకటన!

పానేలో అమెరికనుసేన వెనుకకు తగ్గుట

వాషింగటను, ఏప్రిల్ 22:—

అమెరికా సంయుక్తరాష్ట్ర నౌకాదళ శాఖవా రీక్రింది ప్రకటన చేసిరి:—

"ఫిలిప్పైన్సు దీవులలో ఒకటగు సెబూ వద్ద రెండు అమెరికను మోటారు టార్పిడోబోట్లు ఒక జపాను క్రూయిజరుపైన ఇటీవల దెబ్బతీసెను. ఆ జపాను క్రూయిజరుకు 4 డిస్ట్రాయరులు తోడుగానుండెను. క్రూయిజరు ప్రేల్చిన ఫిరంగిగుండ్లు దరుసలను తప్పించుకొనుటకై రెండు అమెరికను మోటారు టార్పిడోబోట్లలో ఒకటి, 34 వ సంఖ్య కలది, తీరమునకుకు పడవు పెట్టవలసివచ్చెను. 41 వ సంఖ్యకల రెండవ మోటారు టార్పెడోబోటు పారిపోయెను. పారిపోకముందు ఈ రెండుబోట్లును జపాను క్రూయిజరుపై గుండ్లుప్రేల్చి దానిని మునుగునట్లు చేయగలిగినవి.

ఈ క్రూయిజరుతో కలసి, అమెరికా సం॥ రా॥ యుద్ధనావలు ఇంతవరకు ముంచినట్టి యాపాడు చేసినట్టి యు, జపాను క్రూయిజర్ల సంఖ్య 18. అన్నిరకముల జపాను యుద్ధనావల సంఖ్య 59.

35 వ సంఖ్యగల అమెరికను టార్పిడోబోటు ఇప్పటి జపాను క్రూయిజరును ముంచుటలో పాల్గొనలేదు. కాని వెనుక సెబూ నగరముపై జపానువారు దాడి సలుపునపుడు ఈటార్పిడోబోటు శత్రువుకు చిక్కకేమో అను భయముతో గ్వంసము చేసితిమి. బహుశః ఇప్పుడు మునిగిన జపాను క్రూయిజరు ఏప్రెలు 10 వ తేదీ ప్రకటనలో తెలిపిన క్రూయిజరై యుండదు. ఇది వేరై యుండును.

పానేలో తిరోగమనము

పానేలో అంటీక్ రాష్ట్రములో రెండు చోట్లనుండి అమెరికనుసేనలు వెనుకకు తగ్గినవి. ఇందుకు కారణము శత్రుసైనికసంఖ్యాధిక్యతమే. పానేలో సాంజోసులో మరికొంత జపానుసేన దిగినది.

శ్రీ ఈశ్వర రత్నపుష్పతైలం
బలము, యౌవనము, తేజస్సు నిచ్చును.
ఈశ్వర ఫార్మసీ, ఏ.బి.127. మద్రాసు.

పార్లమెంటు రహస్యసమావేశం

ప్రభువులసభలో బ్రిటిషు యుద్ధనావలగూర్చిన చర్చ

లండన్, ఏప్రిలు 21:—

రాయసావరేను, క్వీను ఎలిజబెతు అను బ్రిటిషుయుద్ధనావల రకములకుచెందిన యుద్ధనావలకు బదులుగా క్రొత్తయుద్ధనావలను సిద్ధపరచవలెనను విషయమును సూచియు న్యూజిలైయన్ రకపు యుద్ధనావల నిర్మాణము తృప్తికరముగా జరుగుచున్నదా అను విషయమును గూర్చియు అడ్మిరలు చాట్‌ఫీల్డు ప్రభువు ఒక తీర్మానమును ప్రభువులసభలో ప్రతిపాదింపగోరెను. ఆ తీర్మానమును చర్చించుటకు ప్రభువులసభయొక్క రహస్యసమావేశము నేడు మంగళవారం జరుగుచున్నది. సభ నాయకుడగు క్రాన్‌బోర్ను ప్రభువు అట్టి రహస్య సమావేశమును జరుగవలెనని కోరినందున అరీతిగా జరుగుట కంగీకరింపబడెను.

ఆస్ట్రేలియను యుద్ధనావ

(1)

"వాంపైరు" మునిగినది

ప్రధాని ప్రకటన

మెల్బోర్నె, ఏప్రెలు 21:—

వాంపైరు అను ఆస్ట్రేలియను యుద్ధనావ మునిగినట్లు ఆస్ట్రేలియా ప్రధాని యగు కర్టిను గారు ప్రకటన చేసిరి.

పసిఫిక్ యుద్ధసంఘము

మాకార్తీగారు కనడా ప్రతినిధి

ఒటావా, ఏప్రెలు 22:—

అమెరికా సంయుక్తరాష్ట్రములలో పసిఫికు యుద్ధసంఘములో (పసిఫికు వార్ కౌన్సిలులో) కనడా దేశ ప్రతినిధిగా, వెయిలను మాకార్తీగారు పనిచేసెదరని కనడా ప్రధాన కింగుగారు ఆ దేశపు పార్లమెంటులో ఒక ప్రశ్నకు బదులుచెప్పిరి. మాకార్తీగారు అమెరికా సంయుక్తరాష్ట్రములలో కనడారాయబారిగా నున్నారు.

బ్రిటనులోనున్న పసిఫిక్ యుద్ధసంఘమునకు కనడా ప్రతినిధిని నియమించితిరా అనడుగగా, ఈ సంఘమునకు అమెరికా సంయుక్తరాష్ట్రములలోనున్న పసిఫిక్ యుద్ధసంఘముతో పోల్చదగిన ప్రాముఖ్యము లేదనియు ఐనను,అవసరమగుచో బ్రిటనులోనున్న కనడా హైకమిషనరే ఈ సంఘంలో కనడా ప్రతినిధిగా పనిచేయుననియు కింగుగారు సమాధానము చెప్పిరి.

బొంబయి తిరుచినాపల్లి వైమానిక సర్వీసు ఆవుదల

ఢిల్లీ, ఏప్రిలు 21:—

వర్షాకాలం రానున్నందున బొంబాయి, తిరుచునాపల్లి పట్టణాలమధ్యను బొంబాయి ఢిల్లీనగరాల మధ్యను విమానాలరాక పోకలు యామూలు ప్రకారం ఆపివేయబడెను. ఆఖరు సారి విమానం బొంబాయినుంచి తిరుచునాపల్లికి నేడు బయలుదేరింది. త్రివేండ్రంనుంచి ఈనెల 23 తేదీ బొంబాయికి విమానం బయలుదేరింది. బొంబాయినుంచి ఢిల్లీకి మేనెల 2 తేదీ బయలుదేరుతుంది. మేనెల 4 తేదీ ఢిల్లీనుంచి బొంబాయికి విమానం బయలుదేరుతుంది. వర్షాకాలం ముగిసేవరకు యీ రెండు మార్గాలలోను యిటుపై విమానాలు నడువవు. (ఆ. ప్రె)

సెబూలోగూడ యుద్ధముజరుగుచున్నది.

కారిగిడారుపై ఫిరంగిగుండ్ల జోరుతగ్గినది

మనిలా సముద్రములో ఇంకను అమెరికనుల వశమందున్న కారిగిడారుదీవిపై మనిలాతీరమునుండి జపానువారు ప్రేల్చుచున్న ఫిరంగిగుండ్ల సంఖ్య నిన్నటికన్న నేడు తక్కువ. కారిగిడారునుండి అమెరికను ఫిరంగిగుండ్లు మనిలా తీరమునందున్న శత్రుసైనికులపై ప్రేలెను. మనిలా సముద్రములోనున్న హ్యాగ్స్‌ద్రం కోటలపైనకూడ శత్రు ఫిరంగులధాటి తగ్గినదికాని ఈ కోటలపై శత్రువిమానములు బాంబులు వేసినవి. ఈ బాంబులలో అనేకము నీటిలోపడి నిరుపయోగమయ్యెను.

బాటాన్‌నుండి సురక్షితంగా వచ్చినవారు

బాటాన్ ప్రదేశములో పోరుచుండిన నేషనల్ గార్డు సైనికులలో 107 మంది మాత్రమే సురక్షితముగా కారిగిడారు చేరుకొనిరి. మిగతివారిని శత్రువుపట్టుకొని ఖైదు చేసెను."

Allenburys Glycerine & Black Currant PASTILLES
మీ గొంతుకకు
అలెంబరీస్ పాస్టిలెస్ వాడుము.
P3. I. 37

ఐరోపాలో జపాను రాజకీయ సైనిక సంచలనము

జర్మనీ సహాయమును జపాను అర్థించెనా?

లండను, ఏప్రియల్ 20:—

'న్యూస్ క్రానికల్' పత్రిక రాజకీయ విలేఖరి ఇ. పి. మాంట్‌గామరి జపాను ఐరోపా రాజకీయములందు గనుపరచుచున్న ఆతురత లండనులో ఆశ్చర్యమును గొలుపుచున్నదని వ్రాయుచున్నాడు. బుడాపెస్టు నగరమున జర్మనీకి జపాను రాయబారి అగు జనరల్ ఓషీమా అధ్యక్షతను ఐరోపాయందలి జపాను రాయబారులందరును సమావేశమైరి. టర్కీలో జపానురాయబారియగు కురుకవాగూరా ఈ సమావేశమునకు హాజరయ్యెను. తదుపరి ఐరోపాలోని ముఖ్య పట్టణము లందలి మిలిటరీ నాయకులు బెర్లిన్‌లో సమావేశమగుచున్నారని తెలియుచున్నది.

లావల్ పునః యధికారములోనికి వచ్చుటతో ఈ సంతతనములు జరుగుచున్నట్లున్నది. మెడగాస్కర్‌లోని ఫ్రెంచి నౌకావిమానాశ్రయమును ఉపయోగించుకొనుటకుజపాను కోరుచుండవచ్చును. యిందులకు జర్మను ప్రోద్బలము, సహకారము జపానుకవసరము.

జపానువారు తమ వ్యూహములను, భవిష్యత్ విధానములను చర్చించుకొన వచ్చును. ఇంతదనుక అక్షరాజ్యములతో పొంతనము లేకయే స్వతంత్రించి జర్మను రాజకీయ సైనిక చర్యలు జరుగుచున్నవి. పసిఫిక్ సముద్ర సైబీరియాప్రాంతముల జర్మనులతో సంప్రదించి జరిపెననుటకు ఋజువులేదు. ఒకవేళ ఏదైనలభించినను అది వ్యతిరేకము గనేయున్నది.

నూతన సమస్యలు

జపానుకు ప్రాప్తించిన విజయములల్ల నూత్న సమస్యలు ఉత్పన్నమయినవి. సింగపూరు విజయానంతరం తూర్పు ఇండియా దీవులనంటి ఆస్ట్రేలియావైపునకును బత్తానంటి ఇండియావైపునకు జపానుదాడి ద్విముఖులను కడుచుచున్నది. ఇండియావైపు రక్షణ అంతగలేదుగావున తనకు హెచ్చుపథకము పారినదని జపాను మురియుచున్నది. విజయము స్థిరమొనర్చుటకు జపాను ప్రస్తుతము జర్మనీసహకారము నర్థించి దానివ్యూహమును దెలుసుకొనదలంచుచున్నది. దూరప్రాచ్యమున అంతవిచ్చలవిడిగ వర్తించుచున్న జపాను సంకల్పములగూర్చి జర్మనీ,